ప్రజాశక్తి
మంగళవారం 1 జులై 2025
8 పేజీలు
తిరుపతి






జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను 16 పేజీలతో తీసుకొచ్చింది. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఎం.నాగార్జున తెలిపారు.

### హర్యానాలో జాతీయ సదస్సుకు..

# మేయర్ డాక్టర్ శిరీష పేరెక్కడ..?

## కూటమి ప్రభుత్వం వివక్ష

## డిప్యూటీ మేయర్ పేరు ఖరారు

| Sl.No. | Name of the ULB | Name of the Public Representative(Mayor/Deputy Mayor/Chairperson/Vice-Chairperson) | Designation of the Public Representative |
|---|---|---|---|
| 1 | GVMC | Sri P Srinivasa Rao, (BC) | Mayor |
| 2 | ELURU MUNICIPAL CORPORATION | Smt Shaik Noorjahan (Women-G) | Mayor |
| 3 | GUNTUR MUNICIPAL CORPORATION | Sri Kovelamudi Ravindra (OC) | Mayor |
| 4 | GUNTUR MUNICIPAL CORPORATION | Shaik Sajeela (Women-G) | Deputy Mayor |
| 5 | ONGOLE MUNICIPAL CORPORATION | Gangada Sujatha (SC-G) | Mayor |
| 6 | CHITTOOR MUNICIPAL CORPORATION | Kum. S.Amudha (SC-W) | Mayor |
| 7 | TIRUPATI MUNICIPAL CORPORATION | Sri R C Munikrishna (OC) | Deputy Mayor |
| 8 | BOBBILI MUNICIPALITY | Sri Rambarki Sarath Babu (BC-G) | Chairperson |
| 9 | NANDIGAMA MUNICIPALITY | Smt.Mandava Krishna Kumari (OC) | Chairperson |
| 10 | TIRUVURU NAGAR PANCHAYAT | Smt.Kolikapogu Nirmala (SC-W) | Chairperson |
| 11 | CHILAKALURIPET MUNICIPALITY | Shaik Rafani (OC) | Chairperson |
| 12 | MACHERLA MUNICIPALITY | Sri Shaik Madhar Saheb (BC-G) | Chairperson |
| 13 | DARSI MUNICIPALITY | Narapusetty Pichaiah (OC) | Chairperson |




**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

జులై 3, 4 తేదీల్లో హర్యానా రాష్ట్రంలో గుర్గావ్‌లో జరగనున్న జాతీయ సదస్సుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వానికి లోక్‌సభ సెక్రటరీ జనరల్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, నగర పంచాయతీ మేయర్లు, డిప్యూటీ మేయర్లకు ఈ సదస్సులు పాల్గొనే అవకాశం ఉంది. అయితే కూటమి ప్రభుత్వం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష వైసిపి అభ్యర్థి కావడంతో ఆ సదస్సుకు ఆమె పేరు నామినేట్ చేయకుండా, డిప్యూటీ మేయర్‌గా ఉన్న టిడిపికి చెందిన ఆర్‌సి మునికృష్ణ పేరును జాబితాలో చేర్చి పంపింది. సదస్సుకు నగర ప్రథమ పౌరురాలు డాక్టర్ మేయర్ శిరీషకు అవకాశం ఇవ్వకుండా, డిప్యూటీ మేయర్‌ను పంపడంపై కూటమి ప్రభుత్వంలో 'వివక్ష'పై చర్చ నడుస్తోంది. ఈ విషయమై మేయర్ డాక్టర్ శిరీషను 'ప్రజాశక్తి' సంప్రదించగా తనకు ఉత్తర్వులు వచ్చిన విషయమై తెలియదని చెప్పారు. చిత్తూరు కార్పొరేషన్ మేయర్ అముద వైసిపి అభ్యర్థి అయినా, ఇటీవల కాలంలో టిడిపిలో చేరడంతో ఆమెకు అవకాశం కల్పించడం గమనార్హం.

హర్యానా రాష్ట్రం గుర్గావ్‌లో జులై 3, 4 తేదీల్లో 'రాజ్యాంగ ప్రజాస్వామ్యం - జాతి నిర్మాణం- పట్టణ స్థానిక సంస్థల పాత్ర' అంశంపై జాతీయ స్థాయి సదస్సు జరగనుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల ఛైర్‌పర్సన్లకు ఈ సదస్సుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాల్సి ఉంది. కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, డిప్యూటీ ఛైర్‌పర్సన్లలో రాష్ట్రం నుంచి 25 మందిని నామినేట్ చేయాల్సి ఉంది. అయితే కేవలం 'కూటమి' ప్రభుత్వానికి ఎవరైతే అనుకూలంగా ఉన్నారో వారికి మాత్రమే జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించడం విమర్శలకు తావిచ్చింది.

**జీవో వచ్చినట్లు నాకు తెలియదు**
**డాక్టర్ శిరీష, మేయర్**

జులై 3, 4 తేదీల్లో హర్యానా రాష్ట్రంలోని గుర్గావ్‌లో జరిగే జాతీయ సదసుస సంబంధించి జీవో వచ్చిందని కూడా నాకు తెలియదు. నా పేరు పంపకపోవడం వివక్షే. కూటమి ప్రభుత్వ దుష్టపాలనకు నిదర్శనం.

# మా బడి మాకే కావాలి

## బడికి బీగాలు వేసి డీజిల్ క్యాన్‌తో నిరసన
## ఏర్పేడు, సత్యవేడు మండలాల్లో ఆగ్రహం
## కలెక్టరేట్ వద్ద ధర్నాలకు సిపిఎం మద్దతు

బడి వద్ద డీజిల్ క్యాన్‌తో పాగాలి గ్రామస్తుల నిరసన

**ప్రజాశక్తి - ఏర్పేడు, సత్యవేడు**

'మా బడి మాకే కావాలి' అంటూ గ్రామస్తులు బడికి బీగాలు వేసి డీజిల్ క్యాన్‌తో నిరసన తెలిపారు. మండలంలోని పాగాలి ప్రాథమిక పాఠశాలను పంగూరులో విలీనం చేయడాన్ని నిరసిస్తూ పాఠశాల ఎదుట పిల్లలతో నిరసన చేపట్టారు. గత ఆరు దశాబ్దాలుగా గ్రామంలోని పిల్లలు ఈ పాఠశాలలో చదువుకుంటున్నారని, నాడు-నేడు కింద అన్ని మౌలిక వసతులతో అద్భుతంగా తీర్చిదిద్దారని, ఇపుడు నాలుగో కిలోమీటర్ల దూరంలో ఉన్న పంగూరు ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం ఏంటని ప్రశ్నించారు. రద్దీగా ఉండే పంగూరు - శ్రీకాళహస్తి మార్గాన చిన్న పిల్లలను ఎలా పంపించగలమని మండిపడ్డారు. పంగూరు ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో మద్యం దుకాణం ఉందని, తమ పిల్లలకు భద్రత లేదన్నారు. చుట్టుపక్కల ఫ్యాక్టరీలు ఉన్నందున అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తమ పాఠశాల తమకే కావాలని, వేరే ఊరిలో విలీనం వద్దని విజ్ఞప్తి చేశారు. విలీన ప్రక్రియను ఆపకపోతే సహించేది లేదని డీజిల్ క్యాన్‌తో బడి ఎదుట నిరసనకు దిగారు.

**విలీన బడిలో భద్రత ఏది?**

అముడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను రాజులపాలెం ఎంపిపి స్కూల్లో విలీనం చేసింది. అముడూరు ప్రైమరీ స్కూలు ఎదుట పిల్లలు, తల్లిదండ్రులు నిరసనకు దిగారు. 1960లో నిర్మించిన తమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఇపుడేమో నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాజులపాలెంలో విలీనం చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజులపాలెం స్కూలుకు వెళ్లే మార్గం దట్టమైన అటవీ ప్రాంతమని, అడవిజంతువులు, విషసర్పాలు సంచరిస్తుంటాయని, ఆడపిల్లలను అసలు పంపించలేమన్నారు. మార్గమధ్యంలో అముడూరు చెరువుతో పాటు రాజులపాలెం, పంగూరు చెరువును ఇటీవల రిజర్వాయర్‌గా నిర్మించారు. మార్గమధ్యంలో సోమశిల-స్వర్ణముఖి కెనాల్ ఉందని, తమ పిల్లలకు ఎంతవరకు భద్రతని ఆవేదన వ్యక్తం చేశారు.

**కలెక్టర్‌కు ఎండిపుత్తూరు సర్పంచి వినతి**

మండలంలోని ఎండిపుత్తూరు

2లో

## మద్యం మత్తులో ఊపిరాడక...
## ఇద్దరు యువకులు మృతి

2లో

## కొనసాగుతున్న స్విమ్స్ కార్మికుల ఆందోళన
## నేటి నుంచి గంటపాటు విధుల బహిష్కరణ

2లో

# ఉత్తుత్తి 'రెవెన్యూ' సదస్సులు

తప్పుడు నివేదికలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

## ప్రభుత్వ గొప్పల కోసం తప్పుడు నివేదికలు
## ఇప్పటికీ 'పిజిఆర్ఎస్' చుట్టూ బాధితులు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎంతో ముందు చూపుతో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ఎటువంటి ఫలితాలు ఇవ్వకపోవడంతో తిరుపతి జిల్లాలో రోజు రోజుకూ రెవెన్యూ సమస్యలు అధికమవుతున్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సింహభాగం రెవెన్యూ సమస్యల సంఖ్య ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా రాజకీయ పార్టీలతో కన్వర్జెన్స్ సమావేశాలను నిర్వహించి, రెవెన్యూ సదస్సులు విధివిధానాలను వారికి వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్. అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో వివిధ తేదీలను ఖరారు చేసి ఆయా రోజుల్లో ఆయా ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు అక్కడికక్కడే తగిన పరిష్కారం చూపే విధంగా మార్గదర్శకాలను ఏర్పాటు చేశారు. అయితే రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలకు

2లో

## నేడు సామాజిక పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

జూలై మాసానికి సంబంధించి మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందివ్వాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్దారులు 2,59,732 ఉన్నారని, వీరికి సంబంధించి పింఛన్ల పంపిణీ కోసం రూ.111.45 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఇళ్లవద్దకే ఉదయం ఆరున్నర గంటలకు వెళ్లి పంపిణీ చేసేలా అన్ని ఏర్పాట్లు చేశామని, డి ఎల్ డి వో లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పింఛన్ల ప్రక్రియ పంపిణీని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు డిఆర్డిఏ పిడి శోభన్ బాబు తెలిపారు.

తరువాయి భాగం

## మా బడి మాకే కావాలి

సర్వంచి మోహనప్రియ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. విలీన ప్రక్రియ నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు రాజులకండ్రిగ పాఠశాలకు వెళ్లలేరని పేర్కొన్నారు. నిత్యం వాహనాల రద్దీతో దాదాపు మూడు కిలోమీటర్ల దూరం విద్యార్థులు నడిచి వెళ్లాలన్నారు.

– సత్యవేడు మండలం పేరడం గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మదనంబేడు పాఠశాలలో విలీనం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు వెంకటేశ్వర్లు, మునస్వామి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలను బలోపేతం చేయాల్సింది పోయి, విద్యార్థులను చదువుకు దూరం చేయడం ఏంటని వాపోయారు. మెయిన్‌రోడ్డులో వెళ్లడం వల్ల ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. గ్రామస్తులు చిలకమ్మ, కోకిల, జ్యోతి, బుజ్జమ్మ, భూషణ, రుక్మిణి, విమల, కృష్ణవేణి, జ్ఞానమ్మ, లక్ష్మి, చిత్ర, జయమ్మ, మునస్వామి, శంకరయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**సిపిఎం మద్దతు**

కలెక్టరేట్ వద్ద 'విలీనానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న' రాజుగుంట, అముదూరు గ్రామస్తుల పోరాటానికి సిపిఎం మద్దతు ప్రకటించింది. శ్రీకాళహస్తి మండలం రాజుగుంట గ్రామస్తులు, ఏర్పేడు మండలం అముదూరు గ్రామస్తులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలా తమ ప్రభుత్వం విలీనం చేయనని ఎన్నికల హామీల్లో ప్రకటించి, ఇపుడు పేదలకు అన్యాయం చేయడం సరైనది కాదన్నారు.

## ఇద్దరు యువకులు మృతి

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

రహస్యంగా కార్లో మద్యం సేవించిన యువకులు, అదే కారులో పడుకొని ఊపిరాడక మతి చెందిన విషాదకర ఘటన సోమవారం తిరుచానూరులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ...తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ, గోవిందప్ప కండ్రిగ గ్రామానికి చెందిన దిలీప్ (25), వినయ్ అలియాస్ వినాయక (20) వరసకు అన్నదమ్ములు. దిలీప్ గ్యాస్ డెలివరీ బాయ్ గా పని చేస్తాడు. వినయ్ అలియాస్ వినాయక టిటిడిలో కాంట్రాక్ట్ ఎంప్లాయ్ గా పనిచేస్తుంటాడు. ఆదివారం రాత్రి తిరుచానూరులో తన ఇంటి వద్ద దిలీప్ తన తమ్ముడు వినయ్ తో కలిసి మద్యం సేవించాలని భావించారు. ఇంటి ముందు ఉన్న తమ కారులో కూర్చొని, కారును కవర్తో పూర్తిగా కప్పేశారు. ఎవరికీ కనబడకుండా రహస్యంగా మద్యం సేవించి మత్తులోకి జారుకున్నారు. కారు ఏసి ఆన్ చేసి అందులోనే నిద్రపోయారు. కొంత సేపు తర్వాత కారులో పెట్రోల్ అయిపోయి, కారులో ఏసీ ఆగిపోవడంతో, ఊపిరాడక ఇద్దరు యువకులు మృతి చెందారు. సోమవారం ఉదయం దిలీప్ భార్య, కుటుంబీకులు కారు వద్దకు వచ్చి చూడగా అన్నదమ్ములు ఇద్దరు విగత జీవులుగా పడి ఉండటంతో బోరును విలపించారు. సమాచారం అందుకున్న తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరి సంఘటనా స్థలానికి చేరుకొని దిలీప్, వినయ్ మతదేహాలను పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి తరలించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తరువాయి భాగం

## ఉత్తుత్తి 'రెవెన్యూ' సదస్సులు

క్షేత్రస్థాయిలో ఎటువంటి పరిష్కారం లభించలేదని అందుకే తిరిగి మళ్లీ కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చి అర్జీలు ఇస్తున్నామని అర్జీదారులు వాపోతున్న పరిస్థితి.

**సీఎం నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో.....**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఏడాది జూన్ 15 నుండి కలెక్టర్ల సమావేశం జరిపే తేదీల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాలలో భూ సమస్యలకు సంబంధించి పిజిఆర్ఎస్ ద్వారా ఎన్ని అర్జీలు వచ్చాయి, వాటికి ఎటువంటి పరిష్కారం చూపారు అని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రశ్నించడం జరిగింది. అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న విజయానంద్ రాష్ట్రంలో 8 లక్షల 26 వేల ఫిర్యాదులు వచ్చాయని, 7 లక్షల 22 వేల ఫిర్యాదులను పరిష్కరించామని వాటిలో, 5 లక్షల 72 వేల ఫిర్యాదులకు సంబంధించి ఆడిట్ ప్రక్రియను కూడా పూర్తి చేశామని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ఏడాది మార్చి నెలలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో వివరించారు. ఇప్పటివరకు ప్రజల నుండి అందిన ఫిర్యాదుల్లో 2 లక్షల 59 వేల 642 రీ సర్వేకు సంబంధించినవని, 2 లక్షల 34 వేల 944 రెవెన్యూ సదస్సుల ద్వారా ఫిర్యాదులు వచ్చాయని, 1 లక్షా 91 వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చాయని వివరించారు. ఏదేమైనా 60 నుండి 70 శాతం మేర ప్రజా ఫిర్యాదుల్లో రెవెన్యూ సమస్యలే ఉన్నాయని, ఆ సమస్యలకు గడువు కాలంలో నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్న సీఎం ఆదేశాలను క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు పక్కన పెట్టడం విస్మయానికి గురిచేస్తుంది. పరిష్కారం చూపాల్సిన అధికారులే తప్పుదోవ పట్టించడం ప్రజా ద్రోహం కాదా అంటూ కొందరు గళం ఎత్తుతున్నారు.

**తిరుపతి జిల్లాకు సంబంధించి....**

2011 నుండి జిల్లాలోని అనుభవ భూములను ఆన్లైన్ చేసే ప్రక్రియలో భాగంగా కొన్ని సాంకేతిక కారణాలతో అనుభవ భూములు వేరొకరి ఖాతాలలోకి వెళ్లడం, ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న పట్టించుకోలేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కొన్ని భూములకు సంబంధించి పరిష్కారం చూపాల్సిన కీలక ఇనాం డిప్యూటీ తహశిల్దార్ తిరుపతి జిల్లాకు ఇప్పటివరకు కేటాయించబడలేదు. దీనిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను 'ప్రజాశక్తి' గతంలో వివరణ కోరగా ఇనాం డిప్యూటీ తహశిల్దార్ ను నియమించాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాశామన్నారు. శాశ్వత భూ పరిష్కారాలకు రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయి అనే ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని ప్రజలు వాపోతున్న పరిస్థితి.

**తప్పుడు ఎండార్స్మెంట్లపై చర్యలేవి : సిపిఎం**

ఎంతో నమ్మకంతో క్షేత్రస్థాయిలో తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదని జిల్లా కేంద్రం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇస్తే తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్న సామాన్య ప్రజలకు తప్పుడు ఎండార్స్మెంట్లు ఇస్తూ పరిష్కారం చూపకనే చూపినట్లు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇస్తున్నారని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు కొన్ని ఉదాహరణలు తీసుకొని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు అర్జీ ఇస్తూ తప్పుడు నివేదికలు పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఏడాది డిసెంబర్ మాసంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 15,264 అర్జీలు వస్తే, వాటిలో పరిష్కారం చూపకుండానే చూపినట్లుగా రెవిన్యూ సిబ్బంది ఎండార్స్మెంట్లు పంపడం మోసం కాదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు.

శ్రీకాళహస్తి మండలం అమ్మ చెరువు గ్రామంలో చెరువు ఆక్రమణ తొలగించాలని అర్జీ ఇవ్వగా ఆన్లైన్లో నమోదు చేసి ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు ఆన్లైన్ ఎండార్స్మెంటు ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. దొరవారిసత్రం మండలం తనియాలి గ్రామం, తడ మండలం సుందరాపురం గ్రామం, కాండ్ర గ్రామ ప్రజలకు ఇటువంటి తప్పుడు ఎండార్స్మెంట్లు వచ్చినట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వ పెద్దల ముందు గొప్పలు చూపించుకోవడం కోసం 98.94 శాతం పరిష్కారమైనట్లు చూపడం దారుణం అన్నారు.

సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోసం ఇక్కడకు వస్తే అధికారులు ఎలా తప్పుడు ఆన్లైన్ ఎండార్స్మెంట్లు ఇస్తూ మోసం చేస్తున్నారని, దీని వెనుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బంది ప్రభావితం చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఎం.మంజుల అనే రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే మహిళ తమ సొంత బంధువైన చిన్నానని ఇనగలూరు గ్రామ భూ సమస్యలు జోక్యం చేసుకొని ఇబ్బంది పెట్టిందని తెలిపారు. వారితో కలిసి అర్జీ సమర్పించారు. ఈ సమస్యలపై పరిష్కరించకపోతే ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కొనసాగుతున్న స్విమ్స్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ**

స్విమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన ఆందోళన రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. మంగళవారం ఉదయం నుంచి ప్రతిరోజు గంటపాటు విధులను బహిష్కరించి నిరసన తెలియజేస్తామని స్విమ్స్ ఉద్యోగ కార్మిక సంఘాల యూనియన్ (సిఐటియు) ప్రకటించింది. కార్మికుల దీక్ష సోమవారం నాలుగో రోజు చేరుకుంది. స్విమ్స్ అత్యవసర విభాగం ముందు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కంగారపు మురళి కార్మికులకు పూల మాల వేసి నాలుగవ రోజు దీక్షను ప్రారంభించారు. స్విమ్స్ యాజమాన్యం చేసిన విజ్ఞప్తి మేరకు తమ యూనియన్ మంగళవారం నుంచి తలపెట్టిన సమ్మె కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని వెల్లడించారు. టీటీడీ ఈవో శ్యామల రావు అమెరికాలో ఉన్నందున, ఆయన వచ్చే వరకు మూడు రోజులు పాటు తమకు సమయం ఇవ్వాలని యూనియన్ కు ఆసుపత్రి యాజమాన్యం చేసిన విజ్ఞప్తి దరిమిలా, కార్మికులు కొంత సమయం ఇవ్వాలని సర్వసభ్య సమావేశంలో అంగీకరించారని తెలిపారు. మంగళవారం నాటి నుంచి తమ సమస్యల పరిష్కారం కై కార్మికులు గంట పాటు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటారని తెలిపారు. టీటీడీ ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, జిల్లా నేతలు టి. సుబ్రహ్మణ్యం, కే వేణుగోపాల్, మాధవ్, బుజ్జి లతోపాటు యూనియన్ నేతలు రవి, సూరి, మారిముత్తు, గోపి, వేలు, జయమ్మ కుమారి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో అకడమిక్ కన్సల్టెంట్లకు అన్యాయం చేయొద్దు

**ప్రజాశక్తి - క్యాంపస్**

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లకు అన్యాయం చేయొద్దని, వారు వర్సిటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవకృష్ణ విజ్ఞప్తి చేశారు. నాక్ కమిటీచే వర్సిటీకి 'ఎ ప్లస్' గ్రేడ్ రావడానికి, ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉన్నతస్థానం సాధించడానికి బోధన, పరిశోధన రంగంలోని అకడమిక్ కన్సల్టెంట్ల కృషి ఎనలేనిదని అన్నారు. 2007 తరువాత శాశ్వత అధ్యాపకుల, ఆచార్యుల నియామకాలు చేపట్టకపోవడం దారుణమని, ఈ కారణంగా బోధన కంటే పరిశోధనలు కొంత మేరకు నాణ్యత తగ్గిందన్నారు. పెర్ఫార్మెన్స్ రివ్యూ అనే సాకును అడ్డుపెట్టుకొని తమను తొలగించబోతున్నారనే భయాందోళనలకు అనేక మంది అకడమిక్ కన్సల్టెంట్స్ గురవుతున్నారని, సమీక్ష వారి కడుపు కొట్టే విధంగా కాకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ఉండాలని కోరారు.

**నేటి నుంచి పర్మామెన్స్ రివ్యూ మీటింగ్**

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో జూలై 1 నుంచి 5వ తేదీ వరకు వివిధ విభాగాల వారీగా అకడమిక్ కన్సల్టెంట్లకు పర్ఫామెన్స్ రివ్యూ మీటింగ్ ఎక్స్టర్నల్ ఆచార్యులతో నిర్వహించనున్నట్లు ఇన్చార్జి విసి ఆచార్య అప్పారావు తెలిపారు. గత సంవత్సరంలో వారు బోధించిన అంశాలు, పేపర్లకు సంబంధించి రివ్యూ మీటింగ్ లో వివిధ అంశాలుగా రివ్యూ చేయడం జరుగుతుందన్నారు. అయితే మరికొన్ని విభాగాలకు సంబంధించిన విభాగాధిపతులు ఇంటర్వ్యూ ఉంటుందని, డెమో కూడా ఇవ్వవలసి ఉంటుందని దానికి పూర్తిగా సిద్ధంగా ఉండాలని అకడమిక్ కన్సల్టెంట్లకు సూచించినట్లు సమాచారం. అకడమిక్ పర్ఫామెన్స్ రివ్యూలో భాగంగా సూచించిన తేదీల్లో ఆయా విభాగాలకి చెందిన అకడమిక్ కన్సల్టెంట్లు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు సంబంధిత సంవత్సరంలో పబ్లికేషన్స్, డెమో ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉండాలని ఇన్చార్జి విసి ఆచార్య అప్పారావు సూచించారు. అభ్యర్థులు తమకు సంబంధించిన బోధన పరిశోధన అంశాలపై ఇంటర్వ్యూలో సంబంధించిన ప్రశ్నలు ఉండవచ్చని సూచాయగా తెలిపారు. అభ్యర్థులు అన్నిటికీ సిద్ధంగా సమయం పాటిస్తూ క్రమశిక్షణగా పర్ఫామెన్స్ రివ్యూకి హాజరుకావాలని సూచించారు.

## శ్రీవారి ఖజానాను కొల్లగొట్టారు: భానుప్రకాష్ రెడ్డి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

గత వైసిపి హయాంలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఖజానాను కొల్లగొట్టి కమీషన్లను దండుకున్నారని టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ ఫార్మసీ లో యంత్రాలను కొనుగోలు చేసే ప్రక్రియలో సెకండ్ హ్యాండ్ యంత్రాలను కొనుగోలు చేసి శ్రీవారి ఖజానాకు కన్నం వేశారని అన్నారు. 2022లో టిటిడి బోర్డు రిజల్యూషన్ 280కు సంబంధించి శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ ఫార్మసీలో మందులను తయారు చేసి ఆయుష్ విభాగానికి అందిస్తూ టీటీడీకి ఆదాయం వచ్చేలా చేసిన మంచి నిర్ణయాన్ని అడ్డుపెట్టుకొని తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నగరంలో ఉన్న ఓ కంపెనీకి సంబంధించి టెండర్ దక్కించుకొని మూడు కోట్ల 90 లక్షలకు సంబంధించిన టెండర్ లో సెకండ్ హ్యాండ్ యంత్రాలను టీటీడీకి అందించడం జరిగిందన్నారు. అయితే యంత్రాన్ని తీసుకువచ్చిన సమయంలో పరీక్ష చేస్తే ప్రారంభంలోనే కాలిపోయిందని, అయినా వారికి రెండు కోట్ల రూపాయలు టీటీడీ నిధులు చెల్లించడం జరిగిందన్నారు. త్వరలోనే అన్ని కుట్రలకు సంబంధించిన విషయాలను సాక్ష్యాధారాలతో బయటపెట్టి కమీషన్లు దండుకుని స్వామివారి ఖజానాకు కన్నం పెట్టిన వారిని కటకటాల వెనక్కు పంపిస్తామన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

**మాజీ మంత్రి పర్సా**

ప్రజాశక్తి – శ్రీకాళహస్తి

బీసీలంతా ఒక్కటిగా వారి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని మాజీ మంత్రి పర్సా రత్నం పిలుపునిచ్చారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్ క్లబ్ వేదికగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 6వ తేదీన తిరుపతి నగరంలోని ఇందిరా స్టేడియంలో జరిగే బీసీల ఆత్మగౌరవ భరోసా సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సామాజికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, చట్టసభల్లో ప్రాధాన్యతను పెంచేందుకు బీసీలు నడుం కట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు అల్లూరి రాజు, నాగరాజు గౌడ్, యాదగిరి, సోమశేఖర్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు రూరల్ పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు రూరల్ పోలీసులను ప్రేమ జంట రక్షణ కోసం ఆశ్రయించింది. గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన రామతేజ, శ్రీకాళహస్తికి చెందిన సాయిదీపిక ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరూ గూడూరు పట్టణంలోని ఓ ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరి కులాలు వేరే కావడంతో యువతి కుటుంబ సభ్యుల నుండి రక్షణ కల్పించాలని, తన కుటుంబ సభ్యులు తనను చంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి, యువకుడు ఇద్దరు మేజర్లు కావడంతో అట్రాసిటీ కమిటీ మెంబర్లతో కలసి పోలీస్ స్టేషన్ కు చేరుకుని తమకు ప్రాణహాని ఉందంటూ న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## తిరుమల ఘాట్‌లో ప్రమాదం.. మహిళ మృతి

**ప్రజాశక్తి - తిరుమల:** తిరుమల ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీవారిని దర్శించుకొని తిరిగి వెళ్తుండగా మొదటి ఘాట్‌లోని 24వ మలుపు వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బస్సు ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న అరీఫా (32) అనే మహిళ మృతి చెందింది. బైక్ నడుపుతున్న సురేష్ అనే వ్యక్తితో పాటు అరీఫా కొడుకు షామీర్ ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అరీఫా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతి చెందిన సుబ్రమణ్యం నాయుడు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:** పుత్తూరు మండలం, కనకం పాలెంకు చెందిన సుబ్రమణ్యం నాయుడు(55) సోమవారం ఉదయం 8 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు వ్యక్తిగత పనిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద తనయుడుతో కలిసి బైక్ పై వెళుతూ రోడ్డును దాటే క్రమంలో ఆమనను ఐచర్ వాహనం ఢీకొంది. ఆయన అక్కడిక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న అతని కుమారుడికి తీవ్ర గాయాలయ్యాడు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

## గుండెపోటుతో వృద్ధురాలు మృతి

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** పట్టణం లోని స్థానిక మామిడికాయల మార్కెట్‌కి మామిడికాయలు తీసు కోవడానికి వచ్చిన 65 ఏళ్ల వృద్ధురాలు రైల్వే స్టేషన్ ఆవరణలో గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందింది. మృతురాలు నగరి నియోజకవర్గంలోని ఏకాంబర కుప్పం ప్రాంతానికి చెందిన మహిళగా గుర్తించారు. ఘటన సమయంలో ఆమెతో పాటు ప్రయాణించిన ఇతరులు స్పందించి సహాయపడేలోపే ఆమె ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**ప్రజాశక్తి -దొరవారిసత్రం :** మండల పరిధిలోని అక్కరపాకు గ్రామ సమీపాన ఉన్న జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసులు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు అక్కరపాకుకు చెందిన శ్రీనివాసులు సూళ్లూరుపేటకు బైక్ వెళుతుండగా జాతీయ రహదారిపై వెళు తున్న ఆటోని ఢీకొన్నాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సుళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** మైనింగ్ కబంధ హస్తాల్లోని బంజరు మిగులు భూములను పేదలకు పంచాలని ఏఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఏఐకెఎంఎస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య అధ్యక్షతన, గూడూరు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సోమవారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మైనింగ్ కోసం పెద్దలు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని, అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఆ భూములను సాగుకోసం పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కె రమేష్,ప్రగతి శీల మహిళా నాయకురాలు బి మమత, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు డి నవ కోటి, కె చెంగల్ రావు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంకయ్య పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడి దారుణం

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** తెలంగాణాలో న్యాయవాదులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పుత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాలి సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కోర్టును బహిష్కరించి, పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గాలి సురేష్ బాబు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు చేసిన వారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గురుకులంలో జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :**గూడూరు పట్టణం ఏ.పి.టి.డబ్ల్యు.ఆర్ మీని గురుకుల పాఠశాలలో సోమవారం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో 9 మంది విద్యార్థినిల జన్మ దిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెల క్రమం తప్పకుండా సామూహిక జన్మదినాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ ప్రియాతి మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పట్టుదల అవసరం

**ప్రజాశక్తి - చిల్లకూరు :**ప్రతి విద్యార్థి తన లక్ష్యం చేరుకోవడానికి ప్రణాళిక బద్ధమైన పట్టుదల అవసరం అని రాజునేని రామానాయుడు ట్రస్ట్ అధినేత తిక్కవరం హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు. చిల్లకూరు మండలం, తిక్కవరం జడ్పీ హైస్కూల్లో సోమవారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు రాజనేని వారి ప్రతిభ పురస్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పదవ తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన 27 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ విద్యాశాఖ అధికారి అబ్దుల్ హమీద్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా భూములు మాక్కావాలి

తహశీల్దారుకు బాధితుల వినతి పత్రం

**ప్రజాశక్తి - వాకాడు:** తిరుపతి జిల్లా, వాకాడు మండలం, ముట్టెంబాక గ్రామ పంచాయతీ, దుగ్గవరంలో దళితులకు ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం సర్వే నంబర్ 17-1,30,32 లోని 2.82 భూమిని 43మందికి నివేశ స్థలాలకు పంచి పెట్టింది. వారు ఇళ్లు కట్టుకునే స్థోమత లేక పూరిగుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. కాగా రెవెన్యూ అధికారులు ఈ భూములు ప్రభుత్వానివని బోర్డులు పెట్టారు. ఇది కొంతమంది రాజకీయ నాయకులు ఆ భూమిపై కన్నేసి పన్నిన కుట్ర అని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మండల తహశీల్దారు రామయ్యకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు.

## కంకర లారీలు సీజ్

**ప్రజాశక్తి - సత్యవేడు:**తిరుపతి జిల్లా, సత్యవేడు మండల పరిధిచ చమర్తికండ్రిగలో సెవెన్ హిల్స్ క్వారీ నుండి తమిళనాడుకి నకిలీ బిల్లులతో కంకర తరలిస్తున్న మూడు టిప్పర్ లారీలను తిరుపతి మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకొని సత్యవేడు ఆర్టీసీ డిపో కి తరలించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఎర్రచందనం స్వాధీనం.. స్మగ్లర్లు అరెస్టు

**ప్రజాశక్తి - యర్రావారిపాలెం:**అటవీ శాఖ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు నెరబైలు పంచాయతీ, తలకోన సెంట్రల్ బీట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం కొయ్యలను స్వాధీనం చేసుకొని ఇద్దరు స్మగ్లర్లను పట్టుకున్నట్లు సోమవారం అటవీ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లికి చెందిన దేసూరి దాసయ్య, విఆర్ అగ్రహారం పంచాయతీ అరంవాండ్లపల్లికి చెందిన భాగి నరేష్ (27) అనే ఇద్దరు స్మగ్లర్లు పట్టుకోవడం జరిగిందన్నారు. పారిపోయిన వారు కానాల రామ్మోహన్ రెడ్డి, బూసి సోమశేఖర్ రెడ్డి,నిడిగుంటి సాయి, ముగ్గురు స్మగ్లర్ల కోసం గాలింపు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. పట్టుబడ్డ స్మగ్లర్లపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ దాడిలో ఎఫ్ ఎస్ ఓ, సలావుద్దీన్,ఎఫ్ బి ఓ,ప్రదీప్ చాంద్,బేస్ క్యాంప్ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - రామచంద్రపురం:** తిరుపతి జిల్లా, రామచంద్ర పురం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు పక్కన అనారోగ్యంతో పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తిని రూయా ఆసుపత్రికి తరలించగా ఆదివారం హాస్పిటల్‌లో మృతి చెందారు. ఆర్ సి పురం పోలీసుల సమాచారం మేరకు సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిని అనారోగ్య కారణాలతో ఎవరో సి రామాపురం విల్లాస్ వద్ద ఈ నెల 24 వతేది తెల్లవారుజామున రోడ్డు ప్రక్క వదిలి పెట్టి వెళ్లారు. రోడ్డు పక్కన పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని పోలీసులు గుర్తించి వైద్యం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ వ్యక్తిని విచారించగా శ్రీనివాసులు అని పేరు మాత్రమే తెలియజేసినట్లు పోలీసులు తెలిపారు. అడ్రస్ మాత్రం తెలపలేదు. మృతి చెందిన వ్యక్తిని గుర్తించిన వారు రామచంద్రపురం పోలీస్ సంప్రదించాలని కోరారు.

## వాహనాల తనిఖీ

**ప్రజాశక్తి - సత్యవేడు:**వాహనదారులు వారి వాహనాలపై నకిలీ స్టిక్కర్లు ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తప్పవని సత్య వేడు ఎస్ఐ రామస్వామి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు సీఐ మురళినాయుడు సూచనల మేరకు సోమవారం సత్యవేడు గోడ గడియారం కూడలి వద్ద పలు వాహనాలను సోమవారం తనిఖీలు చేపట్టారు. వాహనాలపై ఉన్న నకిలీ స్టిక్కర్లను తొలగించారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష

**ప్రజాశక్తి - తొట్టంబేడు :** పంచాయితీరాజ్ భవనంలో సోమవారం ఉపాధి హామీ కార్యాలయ సిబ్బందితో తొట్టంబేడు మండలం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొట్టంబేడు మండల టీడీపీ మండల అధ్యక్షులు మునిరాజు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసే కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, భాస్కర్ నాయుడు, కమల్, బాలాజీ రెడ్డి, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థి మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని తిరుపతి సమగ్ర శిక్ష అధికారులు చంద్రశేఖర్ నాయుడు, సుధాకర్ కోరారు. సోమవారం పుత్తూరు మండలం, గొల్లపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**In the Court of the VII Addl. District Judge : Gudur**
**O.S.No. 2 / 2015**

**Shaik Khurshid Bee** - Plaintiff
Vs
**1. Shaik Jeelani Begum**
and 11 others - Defendants

**<u>Notice</u>**

To,
**D8. Kanganambedu Shanmugam,**
S/o **Yedumalai Setty,** R/o D.No.1-25, High School Road, Tada Post and Mandal, Tirupati District.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తులను భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**Sk. Yussaf,** B.Com., B.L.,
**K.Shafie,** B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

## రేవంత్ రెడ్డిని కలిసిన ప్రతాప్ రెడ్డి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీకాళహస్తికి చెందిన వ్యాపారవేత్త, టిడిపి యువ నాయకుడు కన్నయ్య ప్రతాపరెడ్డి సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. కలంకారి శాలువా కప్పి, ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రాంత రాజకీయ పరిస్థితులపై కాసేపు ముచ్చటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేతగా ఉన్న నాటి నుంచి రేవంత్ రెడ్డితో ప్రతాపరెడ్డికి మంచి సానిహిత్యం ఉంది.

## డివిఎంసి సమావేశం

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :**గూడూరు, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆద్వర్యంలో డివిఎంసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు భూ సమస్యలు, గ్రామాల్లో స్మశానవాటికలు, మౌలిక వసతులు గురించి సభ్యులు సబ్ కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో అట్రాసిటీ సభ్యులు అరవ పారతయ్య, ఏసుపాక పెంచలయ్య , రావూరు సురేంద్ర, వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో ప్రతిభ చాటిన మాన్యశ్రీ

మాన్యశ్రీని అభినందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**ప్రజాశక్తి - పిచ్చాటూరు:** యోగా పోటీల్లో ఆంధ్ర రాష్ట్ర చాంపియన్‌గా నిలిచిన మాన్య శ్రీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సత్కరించారు. సోమవారం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాన్యశ్రీ యోగా పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొంది, జాతీయ స్థాయికి ఎంపిక కావడం సత్యవేడు నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి, హెచ్.ఎం గిరి ప్రకాష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు అందజేత

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు, డిఆర్‌డబ్ల్యు కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ఒక్కొక్క విద్యార్థినికి ఐదు నోట్ బుక్స్ చొప్పున అందజేయాలని గూడూరు రోటరీ క్లబ్ నిర్ణయించుకుని తొలి విడతగా సుమారు పదివేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్ కళాశాల యాజమాన్యానికి క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు శ్రీధర్ రెడ్డి, మునిగిరీష్, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు మండల తహశీల్దారుగా భారతి

**ప్రజాశక్తి - తొట్టంబేడు :** మండల తాసిల్దారుగా భారతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ.వోగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా తొట్టంబేడు మండలం తాసిల్దార్‌గా రావడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ జీవన్, సీనియర్ అసిస్టెంట్ నారాయణ, సర్వేయర్ హరి, ధనమ్మ కార్యాలయ సిబ్బంది తదితరులు ఆమెను సన్మానించారు.

# వెంకటరమణ సేవలు చిరుస్మరణీయం



తహశీల్దార్ వెంకటరమణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి నాయకులు

**ప్రజాశక్తి - రామచంద్రపురం :** రామచంద్రపురం మండలం రెవెన్యూ తహశీల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న కే వెంకటరమణ సేవలు చిరుస్మరణీయమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)అన్నారు. సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో వెంకటరమణ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై వెంకటరమణను సత్కరించి అభినందనలు తెలిపారు. 42 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన వెంకటరమణ సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ తానికొండ కేశవుల నాయుడు, కోరా హరి ప్రసాద్, కే నరసింహారెడ్డి చంద్రగిరి తహసిల్దార్ శివరాం సుబ్బయ్య, డిప్యూటీ తహసిల్దార్ లు ఎం అన్వర్ భాష, అమృత, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు రాజశేఖర్, గుణ భూషణ్ నాయుడు, శ్రీనివాసులు, ఝాన్సీ రాణి, బాబు, నరసింహులు, వెంకటరమణ, ప్రదీప్ నాయుడు, వంశీకృష్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సింగర్ సిప్లిగంజ్

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :**ప్రముఖ టాలీవుడ్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## ఖాదర్ మస్తాన్ సేవలు ఎనలేనివి

**ప్రజాశక్తి -దొరవారిసత్రం:** మండల పరిధిలోని శ్రీ ధనమల్లి పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.కె ఖాదర్ మస్తాన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో గోవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీఓ మాట్లాడుతూ ఖాదర్ మస్తాన్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సిబ్బంది మస్తాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శులు ముని రెడ్డి, రామయ్య, మధు, నేలపట్టు సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తదానశిబిరం

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** వైద్యుల పట్ల కృతజ్ఞతగా ప్రతి సంవత్సరం మంగళవారం నిర్వహించే డాక్టర్స్ డే సందర్భంగా, వేమన విజ్ఞానకేంద్రం,ప్రణీత్ ఫౌండేషన్ ,ఇంపాక్ట్ యూనివర్సల్ ట్రూ ఎండీవర్స్ తిరుపతి ఆధ్వర్యంలో ఒక రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది. ఈ రక్తదాన శిబిరం జూలై 1, 2025 (బుధవారం) ఉదయం 9:00 గంటలకు వేమన విజ్ఞానకేంద్రం ప్రాంగణంలో ప్రారంభమవుతుంది. ఇందులో పలువురు వైద్యులు, యువత, సేవా సంస్థల సభ్యులు పాల్గొననున్నారని కేంద్రం బాద్యులు పంచముఖేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా రక్తదానం వంటి జీవితరక్షక కార్యక్రమాలు జరపడం ద్వారా వైద్యుల సేవా దృక్పథాన్ని మనం గుర్తించి, సామాజిక బాధ్యతను నిర్వర్తించవచ్చునన్నారు. ఒక్క యూనిట్ రక్తం నాలుగు ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ఈ సంధర్భంగా కొంతమంది సేవాతత్పరత గల్గిన డాక్టర్లు రాజారెడ్డి, యుగంధర్ బచ్చు, వనజాక్షమ్మ, శివశంకర్, బాలాజి గార్లను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి విశేష స్పందన అందబడుతోందని, రక్తదానం చేయదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## వైభవంగా సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభం

ఉత్సవాల్లో కళాకారుల వేషధారణ

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మంగళవారం హనుమంత వాహనంపై, బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. గురువారం పార్వేట ఉత్సవం జరుగనుంది. గురువారం ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటలకు పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:**సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ మౌర్యను తిరుపతి నగరపాలక సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కలిసి వారి సమస్యలను విన్నవించారు. అందులో భాగంగా సంస్థ గుర్తింపు కార్డులు, నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న వారికి పెట్రోల్ అలవెన్స్, స్కిల్డ్, సెమిస్కిల్డ్ వారికి జీతాలు పెంపు విషయంపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు షేక్ కరీముల్లా, దేవేంద్ర, రేవతి, చంగల్ రాయులు, శ్రీనివాసులు, ధనుంజయులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

## రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్:** తిరుపతి నగరం మధ్యన ఉన్న 44, 43, 34, 35 డివిజన్ లకు సంబంధించి సుందరయ్యనగర్, రైల్వే కాలనీ, యశోదా నగర్, సప్తగిరి నగర్‌లలో డ్రైనేజీ , రోడ్లు చాలా అధ్వానంగా వున్నాయని వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ - రైల్వే కాలనీ రహదారి పై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కె వేణుగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ మాధవ్, నగర నాయకులు నరేంద్ర, బుజ్జి మాట్లాడుతూ సుందరయ్యనగర్ - రైల్వే కాలనీ ప్రధాన రహదారి పై రోడ్డును తవ్వి రెండు నెలలు గడుస్తున్నా పూడ్చకపోవడంతో ఆ గుంతలలో కార్లు, బైక్ లు, మహిళలు, చిన్నారులు పడిపోయి అనేక ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. యశోదానగర్, సప్తగిరి నగర్ లో రోడ్డును తవ్వి 4 నెలలు పూర్తయిన పూడ్చలేదని దాని తాగు నీరు, మురునీరు కలిసి అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఈ కాలనీలలో అనేక చోట్ల డ్రైనేజీ లు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ డిఈ వెంకట ప్రసాద్ అక్కడికి చేరుకొని రేపు ఖచ్చితంగా పని ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం స్థానిక నాయకులు మల్లికార్జున రావు, మోహనరావు, జయంతి, లోకేష్, యూసుఫ్, తంజావురు మురళి, చరణ్, స్థానిక యువకులు మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

## ఏపీఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అమూల్యం

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ ఎస్ఎల్ అంజనీ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మొహమ్మద్ అయూబ్ ఖాన్, పర్సనల్ ఆఫీసర్ పి. గజేంద్ర కుమార్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వికే దశరథ రామ్ ల సేవలు అమూల్యమని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్ లు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గురవయ్య, అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి వారు తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పిహెచ్ జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఎన్. శోభా వాలెంటీనా, కె. రామ్మోహన్ రావు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, జనరల్ మేనేజర్లు సిహెచ్ రామచంద్ర రావు, సురేంద్ర రావు, ప్రసాద్, వెంకటరాజు, మురళీ కుమార్, నరేంద్రనాథ్, మధు కుమార్ పాల్గొన్నారు.

## నడికుడి -శ్రీకాళహస్తి మార్గంలో

# 4న 'నాందేడు -తిరుపతి' ప్రత్యేక రైలు

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్:** తిరుమలకు వచ్చే యాత్రికుల కోసం రైల్వే శాఖ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతికి ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి తిరుపతికి రైలును నడపనున్నారు. జులై 4 నుంచి 25వ తేదీ వరకు స్పెషల్ రైలు (07189) ప్రతి శుక్రవారం నాందేడ్‌లో సాయంత్రం 16.30 గంటలకు బయలు దేరుతుంది. ఈ రైలు (07190) తిరుగు ప్రయాణంలో తిరుపతిలో జులై 5 నుంచి బయల్దేరి.. జులై 26వ తేదీ వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 14.20 గంటలకు బయలు దేరుతుంది. ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా నడుస్తుంది. నాందేడ్ తర్వాత తెలంగాణలోని బాసర, నిజామాబాద్, కామారెడ్డి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, వినుకొండ, రొంపిచర్ల, నెమలిపురి, నడికుడి, మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వినుకొండకు రాత్రి 22.05, రొంపిచర్ల 22.25, నెమలిపురి 22.35, పిడుగురాళ్ల 22.45, నడికుడి 23.00, నాందేడ్ ఆదివారం 09.30 గంటలకు చేరుతుంది. మరోవైపు ఈ స్పెషల్ రైలుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ తెలంగాణల మధ్య కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పనులు జరుగుతున్నాయి. ఈ రూట్లో ఇప్పటికే తొలి విడతగా న్యూపిడుగురాళ్ల-శావల్యాపురం కొత్త రైల్వే లైన్ నిర్మించారు. అయితే ఈ లైన్ పూర్తిచేసి రెండేళ్లయినా ఇప్పటి వరకు సరకుల రైళ్లు మాత్రమే నడిపిస్తున్నారు. అయితే మొదటిసారి ప్రయాణికుల రైలు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకే ఈ నాందేడ్ తిరుపతి ప్రత్యేక రైలు మహారాష్ట్రలో బయలుదేరి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పలు ప్రాంతాలను కలుపుతూ తిరుపతి వెళ్లేలా ప్లాన్ చేశారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు సూచించారు. తిరుమలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నవారికి ఈ రైలు సౌకర్యంగా ఉంటుంది.

# 9న సమ్మెను జయప్రదం చేయండి

## పంచాయతీ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి

**ప్రజాశక్తి -రామచంద్రాపురం( పాకాల):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధివిధానాలకు, 29 కార్మిక చట్టాల కోడ్ లకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీ నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి కోరారు. సోమవారం పాకాల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కన్వీనర్ ప్రసాద్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల పనిగంటలు 8గంటల పనిని 12 గంటలకు పెంచడం దారుణమన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. నూతన లేబర్ కోడ్ లు కార్పొరేటర్ల సంస్థలకు ప్రయోజనం కలిగిస్తాయే తప్ప కార్మికులకు ఉపయోగం లేదని, శాపంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్మికుల సమ్మెలో మండలంలోని కార్మికులందరూ ఏకమై సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణ, జనార్ధన్, మహేశ్వరి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి

# అందని రెన్యువల్ ఆర్డర్స్

## టిటిడి కళాశాల ఒప్పంద అధ్యాపకుల ఆందోళన

**ప్రజాశక్తి - క్యాంపస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఐదు డిగ్రీ కళాశాలలు, మూడు ఇంటర్ కళాశాలలు, ఒక సంగీత కళాశాల, ఒక ప్రభుత్వ బాలికల పాలిటెక్నికల్ కళాశాల, 26 పాఠశాలలు నడుస్తున్నాయి. అయితే ఎంతోకాలంగా వీటిలో శాశ్వత అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో తిరుపతి ఆర్ఐఓ కార్యాలయం ద్వారా జూనియర్, డిగ్రీ కళాశాలకు సంబంధించి ఒప్పంద అధ్యాపకులను దశలవారీగా నియమించుకున్నారు. దశలవారీగా టీటీడీ ప్రభుత్వ పాఠశాలలో కూడా నియమించుకున్నారు. టిటిడి సంస్థలలో, కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు దాదాపుగా 350 మంది దాకా ఉన్నారు. ఇందులో 200 మంది డిగ్రీ కళాశాల అధ్యాపకులు, 60 మంది జూనియర్ కళాశాల అధ్యాపకులు, 100 మంది ఒప్పంద ఉపాధ్యాయులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలలోనే రెన్యువల్ ఆర్డర్ ను కొనసాగింపు పత్రాలను ఇస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు రెన్యువల్ ఆర్డర్లు ఇచ్చారు. దాని ఆధారంగా టిటిడి సంస్థల్లో కళాశాలలో పని చేసే అధ్యాపకులకు కూడా కొనసాగింపు పత్రాలను 11 నెలల కాలానికి అందిస్తారు. అయితే జూన్ నెల పూర్తి అయిపోతున్న ఇప్పటివరకు టీటీడీ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కానీ, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు కానీ ఎటువంటి రెన్యువల్ ఆర్డర్స్ లేదా కొనసాగింపు పత్రాలు ఇవ్వకపోవడం దారుణమని వివిధ విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ముఖ్యంగా టీటీడీ విద్యా శాఖలోని కొంతమంది సీనియర్ అధికారులు చైర్మన్ అధికారుల మెప్పు కోసమో మరో అంశమో కానీ కొనసాగింపు పత్రాలలో వారి పాత్ర ప్రముఖంగా ఉందని బహిరంగంగానే వివిధ వర్గాల విద్యార్థి సంఘాలు చర్చించుకుంటున్నారు. దీనిపై టిటిడిఈఓ, చైర్మన్ సమావేశం నిర్వహించి వెంటనే రెన్యువల్ ఆర్డర్స్ ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కు 47 వినతులు

## యుడిఎస్ సమస్యలు అధికం

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 47 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 16 మంది తమ సమస్యలు తెలిపారు. 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎస్టీవీ నగర్‌లో కొత్త కాలువలు, రోడ్లు వేయాలని, 12,13,14 డివిజన్లలో పాడైన భూగర్భ డ్రైనేజీ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సిమునికృష్ణ లు కోరారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని, భవానీ నగర్, సాయి విష్ణు లే అవుట్‌లలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్ లో డ్రైనేజీ కాలువ తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, కపిలతీర్థం పెద్ద కాలువ శుభ్రం చేయించాలని, గాంధీ రోడ్ లో రోడ్డు తవ్వి వదిలేశారని, చిరు వ్యాపారులు ఆక్రమణ చేసి వ్యాపారులు చేస్తున్నారు పరిష్కరించాలని, భారతి బస్టాండ్ వేలంలో టెండర్ దక్కించుకున్న ఇంకా ఇవ్వలేదని, ఫిర్యాదు చేశారు. గొల్లవాని గుంట వద్ద వ్యవసాయ భూములు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, నూతనంగా అప్‌గ్రేడ్ చేసిన స్కూళ్లలో కంటింజెంట్ వర్కర్స్ నియమించాలని, ఫుట్ పాత్ పై విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని, గొల్లవాని గుంటలో రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాశక్తి - రామకుప్పం:** ఈనెల 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత విజయోత్సవ సంబరాలను ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని ఏమార్పిస్ కుప్పం కో ఇంచార్జి వెంకటేష్ మాదిగ కోరారు. సోమవారం మండలంలోని గేర్నిపల్లిలో ఆయన ప్రజలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు గోవింద మాదిగ, ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ, హరి మాదిగ, శ్రీరామ్ మాదిగ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

**మహిళా పాలిటెక్నిక్ కళాశాల సూపరింటెండెంట్**

## వీరారెడ్డి ఉద్యోగ విరమణ

**ప్రజాశక్తి- పలమనేరు:** పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వీరారెడ్డి సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పదవీవిరమణ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన గత 35 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పలువురు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బాలికల హాస్టల్‌లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్, ఏరు గుత్తి బాలాజీ, పళని, చాణిక్య, అనిల్, పాల్గొన్నారు.

మంత్రికి స్వామి వారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయాధికారులు

## వరసిద్ధుని దర్శించుకున్న మంత్రి

**ప్రజాశక్తి- ఐరాల:** శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని రాష్ట్ర ఎక్సైజ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో రవీంద్రబాబు వారికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మంత్రి కుటుంబం స్వామివారిని దర్శించుకుని స్వామివారి అభిషేకసేవలో పాల్గొన్నారు. వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట సూపరింటెండెంట్ కోదండపాణి, చిత్తూరు ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు ఉన్నారు.

## సూపర్ సిక్స్ ఎక్కడ..

**జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం చిత్తూరు నియోజకవర్గంలో చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డిఅధ్యక్షతన టిడిపి ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అమలు తీరును ప్రజలకు తెలియజేసేలా యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టేలా నాటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు మూడు నెలల్లో అమలు చేస్తామని ఏడాదికావస్తున్న నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ఇలా అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ బూటక హామీలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా యాప్ ను రూపొందించి ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వ తీరును వివరించనున్నట్లు తెలిపారు.

# ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి: కలెక్టర్

## పాఠశాల విలీనాలపై కలెక్టరేట్ వద్ద నిరసనలు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోని అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీకి నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని చూపాలని కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 145, సోషల్ వెల్ఫేర్ 46, సివిల్ సప్లై 18, పంచాయతీరాజ్ 13, స్కూల్ ఎడ్యుకేషన్ 17 అర్జీలు వచ్చాయని అధికారులు ప్రకటించారు.

**ఉపాధి కోల్పోయాం**

గత 30 సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పర్యాటక సంస్థలకు సంబంధించి 100 మంది టూరిస్ట్ గైడ్ లు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ మాసంలో తీసుకున్న నిర్ణయం టూరిజం ప్యాకేజ్ టికెట్లను రద్దు వల్ల ఉపాధిని కోల్పోయామని, తిరిగి టూరిజం ప్యాకేజ్ టికెట్లను యథావిధిగా మంజూరు చేసేలా నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆ యూనియన్ అధ్యక్షులు ఎం. బాలాజీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు.

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**మా ఊరి పాఠశాలను మా ఊర్లోనే ఉంచండి..**

మా ఊరి పాఠశాలను మా ఊర్లోనే ఉంచాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట శ్రీకాళహస్తి మండలం రాజుగుంట గ్రామం, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఆముదూరు గ్రామానికి చెందిన ప్రజలు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామాల నుండి పిల్లలు విలీనమైన పాఠశాలలకు వెళ్లాలంటే స్మశానాన్ని, తెలుగు గంగా కాలువను దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయని, పరిస్థితుల దృశ్య పేదవారమైన తమ అభ్యర్థిత్వాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. వీరికి మద్దతుగా సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలను విలీనం చేసేది లేదని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఈరోజు గ్రామీణ ప్రాంతంలో పేద మధ్యతరగతి దళిత వర్గాలకు సంబంధించిన వారిని విద్యకు దూరం చేస్తూ విలీనాన్ని తెరపైకి తీసుకురావడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న పాఠశాలల విలీన నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని పేద మధ్యతరగతి దళిత విద్యార్థులకు విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# 'డిజిటల్ నర్స్' సేవలను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి- కుప్పం రూరల్**

టాటా సంస్థ వారు ప్రారంభించనున్న డిజిటల్ నర్స్ సిస్టం సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్టేట్ కమిషనర్ వీరపాండ్యన్ సూచించారు. సోమవారం ఆయన రాష్ట్ర వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెన్సీ ఐటీ మేనేజర్, చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలిలతో కలిసి కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు టాటా గ్రూపు వారు ఏర్పాటు చేసిన డిజిటల్ నర్స్ కేంద్రాలను పరిశీలించి, వాటి పనితీరును వివరిస్తూ, అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో టాటా సంస్థ వారు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి డిజిటల్ నర్స్ సెంటర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తప్పకుండా అభ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సేవల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, గుండెజబ్బులు, క్యాన్సర్లు, థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా డిజిటల్ నర్స్ సెంటర్లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ పూజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ నర్స్ సెంటర్లను పరిశీలిస్తున్న అధికారులు

**విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు**

# 3న కృత్రిమ అవయవాల పంపిణీ: డీఆర్ఓ

**ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్**

భారత ప్రభుత్వ సంస్థ అలింకో సహకారంతో జిల్లా వ్యాప్తంగా జూలై 3వ తేదీన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ కేంద్ర మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని డిఆర్ఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ముందస్తు ఏర్పాటలో భాగంగా సోమవారం జిల్లా సచివాలయంలోగల డిఆర్ఓ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వికలాంగులు, వయోవృద్ధులకు ఉపకరణాల సహాయ సాధనాల పంపిణీపై ఏఎస్‌పి, ఆర్డిఓ, అర్బన్ తహశీల్దార్, డిజెబులిటీ వెల్ఫేర్ ఏడి, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, డీఈవో, పీడీ డిఆర్డిఏ, మునిసిపల్ కమిషనర్ చిత్తూరు, పీడీ మెప్మ, డిపిఓ, జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా పర్యటక శాఖాధికారి, జడ్పీ సీఈవో, ఫుడ్ సేఫ్టీ అధికారి, డిడిఐ అండ్ పిఆర్, ఎస్ ఈ ఏపీఎస్పీడీసీఎల్, డిపి టిఓ ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... భారత ప్రభుత్వంచే జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల మూడవ తేదీన జిల్లా కేంద్రంలో గల పివికేన్ కళాశాలలో పంపిణీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి సామాజిక న్యాయం సాధికారత మంత్రి రాందాస్ అథాలే, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా ఎంపి, జిల్లా కలెక్టర్ మరియు ఎంఎల్ఏ లు విచ్చేయుచున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభవంతులకు ఇబ్బందులు తలంచకుండా పివికెఎన్ గ్రౌండ్‌లో స్టాల్స్ నిర్వహించి ప్రతి స్టాలు వద్ద

# సీనియర్ల సేవలు పలువురికి ఆదర్శనీయం

## - ఇఎస్ఐ సూపరింటెండెంట్

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ:** కార్మిక రాజ్య బీమా (ఈఎస్ ఐ) ఆసుపత్రిలో స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ కె. శ్రీధర్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ గా కె. రంగస్వామి, సీనియర్ అసిస్టెంట్ గా డి సి నాగన్న తమ విధి నిర్వహణలో ఎన్నో ఏళ్లుగా అందించిన సేవలు అభినందనీయమని ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్న జూనియర్స్ వారి సేవలను ఆదర్శంగా తీసుకొని ఈఎస్ఐ అభివృద్ధికి తోడ్పడాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం శ్యాంబాబు పేర్కొన్నారు. బీమా వైద్య శాఖలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన స్పెషలిస్ట్ డాక్టర్స్ కె.శ్రీధర్, కె.రంగస్వామి, సీనియర్ సహాయకులు డిసి నాగన్నలకు ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానించి, విధి నిర్వహణలో వారు అందించిన సేవలను, తమతో వున్న బంధాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ ఎంఓ. డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్ పి రమేష్ కుమార్, లే సెక్రటరీ అధికారి కె. బాలాజీ, నర్సింగ్ సూపరింటెండెంట్ సి. అమ్ములు, కార్యాలయపు అధికారు లు సీతారామ్, రాధమ్మ, హెడ్ నర్స్ పి. సరస్వ తమ్మ, ఈఎస్ఐ ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు ఎన్ మోహన్, సిటీ కేబుల్ ఛానల్ ప్రతినిధి ఎ రామచంద్రరెడ్డి, ఎల్ రత్న కుమార్ ఇతర డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఆస్పత్రిలో ఉద్యోగులను సన్మానిస్తున్న సూపరింటెండెంటు

### మామిడి రైతులను ఆదుకోవాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు**

**ప్రజాశక్తి- వెదురుకుప్పం:** జిల్లాలో మామిడి గుజ్జు పరిశ్రమలు మామిడి రైతుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని, రోజుల తరబడి ఫ్యాక్టరీల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఉన్నా టోకెన్లు ఇవ్వడం లేదని, రైతులకు సరైన సమాధానం కూడా చెప్పకుండా బోర్డులు పెట్టడం ఏమిటి అని ఏపీ రైతు సంఘం చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ పక్వానికి వచ్చిన కాయలనే దింపాలని అధికారులు ఒక పక్క చెబుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో మామిడి పక్వానికి వచ్చినా తోటలోనే రాలిపోతున్న పరిశ్రమ యాజమాన్యాలు కటింగ్‌కు అవకాశం ఇవ్వడం లేదని దీంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. మామిడికి ఎంతో కొంత లాభం వస్తుందని పరిశ్రమల వద్దకు తీసుకెళ్లిన రోజుల తరబడి ట్రాక్టర్‌లోనే కాయలు ఉండడంతో మాగిపోయి కుళ్లిపోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి గుజ్జు యాజమాన్యాలు ఉద్దేశపూర్వకంగానే రైతులు దగ్గర సరుకు తీసుకోవడం లేదని, సిండికేట్‌గా మారి కేవలం రూ. 2,3లు మాత్రమే ధర అంటూ బెదిరింపులకు దిగుతున్నారని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని చెబుతున్నా పరిశ్రమల యాజమాన్యం పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు మొదట్లో హడావిడి చేసినా ఇప్పుడు చేతులు ఎత్తేసిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఏపీ క్వాంటమ్ లీప్‌లో పాల్గొన్న ఎస్వియు ఇన్‌ఛార్జి విసి అప్పారావు

## ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ లీప్‌లో ఎస్వియు చేరిక

**ప్రజాశక్తి - క్యాంపస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 30, 2025న విజయవాడలోని హోటల్ నోవోటెల్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్‌లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పాల్గొంది. అమరావతిని భారతదేశ క్వాంటమ్ వ్యాలీగా – తదుపరి తరం క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా ఉంచాలని లక్ష్యంగా ఎంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతను నెరవేర్చడంలో ఈ కార్యక్రమం కీలకమైన అడుగు. ఎస్వీయూ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ అప్పారావు, క్వాంటం కంప్యూటింగ్, కంప్యూటర్ సైన్స్, గణితం,భౌతిక శాస్త్రం వంటి కీలక డొమైన్‌లను సూచించే ఎంపిక చేసిన అధ్యాపక సభ్యులతో పాటు వీరు కూడా వర్క్‌షాప్‌కు హాజర య్యారు. ఈ వర్క్‌షాప్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైస్ ఛాన్సలర్లు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ నాయకులను ఒకచోట చేర్చింది. ఉన్నత విద్యాశాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగం ఆదేశాల మేరకు, సంబంధిత విభాగాల నుండి అధ్యాపక సభ్యులను హాజరు కావాలని ఆహ్వానించారు. ఎస్వీయూ నుండి ఆచార్య సుబ్బారావు,డాక్టర్ ఉషా రాణి, ఆచార్య జయ సుబ్బారెడ్డి, డాక్టర్ హేమలత రుద్రమదేవి, ఆచార్య అంజన్ బాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న రవాణాశాఖాధికారులు

## ఐదు ఆటోలు స్వాధీనం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** విద్యార్థులను పాఠశాల నుండి వారి ఇళ్ల వద్దకు రవాణా చేస్తున్న ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తరలించడంపై దృష్టి సారించిన జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాలతో ఐదు ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. సోమవారం అలిపిరి సమీపంలోని భారతీయ విద్యా భవన్ పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఎంవిఐలు శ్రీనివాసరావు, మోహన్ కుమార్ వివరించారు. విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లే సమయంలో వాహనాన్ని వేగంగా నడపరాదని, విద్యార్థుల రవాణాకు ఉపయోగించే వాహనాలపై ఇకపై ముమ్మర తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అలానే తిరుపతి నగర పరిధిలోని ఎం ఆర్ పల్లి కూడలి వద్ద రవాణా శాఖ వాహన తనిఖీ అధికారి అతికానాజ్ నిబంధనలు అతిక్రమించిన ఆటోలపై కేసులు నమోదు చేశారు. విద్యార్థులను క్షేమంగా ఇళ్లకు చేర్చే విధంగా జాగ్రత్తలను పాటించాలని సూచించామన్నారు. పాఠశాల యాజమాన్యాలు కూడా ఆయా పాఠశాలల విద్యార్థులు రవాణాకు ఉపయోగించే వాహనాల డ్రైవర్లకు తగు సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని ఆర్టీవో మురళీమోహన్ తెలిపారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్:** తిరుపతి యశోద నగర్‌లో వేమన విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం రెండో మహా సభలో 29 మందితో

ఎన్ శ్రీనివాసులు

మునిరాజులు

కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులుగా పి మునిరాజ, ప్రధాన కార్యదర్శిగా ఎన్ శ్రీనివాసులు, కోశాధికారిగా బి శ్రీరాములును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శు లు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల క్షేమనిధి రాకుండా అడ్డుకున్న 12, 14 మెమోను రద్దు చేయాలని పనులు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: తహశీల్దారు

**ప్రజాశక్తి -రేణిగుంట:** ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలంలోని రేణిగుంట మండలంలో పిల్లపాలెం స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సోమవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కూడా ఆయన తెలిపారు.

# టిటిడి ఛైర్మన్‌ను కలసిన ఓఆర్ఐ డైరెక్టర్

**ప్రజాశక్తి - క్యాంపస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బిఆర్‌నాయుడుని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు సోమవారం కలిశారు. సంస్థలో వున్న అరుదైన తాళపత్రాలను గురించి వారికి వివరించారు. సంస్థ దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిందని, ఇందులో 16 వేల తాళపత్ర గ్రంథాలు వున్నాయని, వాటిని తిలకించడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రావాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. జూలై నెలలో ఒకరోజు సంస్థను పరిశీలిస్తానని, తితిదే ఆధ్వర్యంలో ప్రాచ్య పరిశోధన సంస్థ గతంలో వుండేదని, ప్రస్తుతం విశ్వవిద్యాలయానికి గ్రాంటు ఇస్తున్న విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు. కాగా సంస్థ ప్రచురించిన జర్నల్స్, వాల్మీకి చరిత్ర, పెద తిరుమలాచార్యుల భగవద్గీత గ్రంథాలను వారికి అందించారు.

## చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి సమక్షంలో తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష , నగర అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, నియోజకవర్గ కార్పొరేటర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

### ఒకొక్కరికి రూ.6లక్షల జరిమానా

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒకొక్కరికి రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి సోమవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పకడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 27/2016 కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన జె. దామోదరం, ఏ. హరిప్రసాద్ కాగా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ చంద్రగిరి మండలం, పాండురంగవారి పల్లి ప్రాంతంలో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## ఈసెట్ కౌన్సెలింగ్‌పై జగన్ ప్రకటన హాస్యాస్పదం

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్ రాజన్, చిత్తూరు డిసిసి బ్యాంక్ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. చిత్తూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్ విలేకరులతో మాట్లాడుతూ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు మాట్లాడుతూ గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో జగన్‌కు తెలియదు అని, వైసీపీ హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022లో సెప్టెంబరులో జరిగిందని, 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం జులై మూడో వారంలోపు ఈసెట్ కౌన్సెలింగ్ పూర్తిచేస్తారని, ఇదివరకే విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో విద్యారంగం నాశనమైందని, జగన్ అస్తవ్యస్తం చేసిన విద్యావ్యవస్థను గాడిన పెడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయచంద్ర నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభు తేజ, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు ఉపాధ్యక్షులు గోకుల్, చిత్తూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

# కుంట్రపాకం దళితుల నిరసన

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** తమ భూములు టీడీపీ నాయకుల కబ్జాచేశారని కుంట్రపాకం దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కబ్జాకు సహకరించిన వారిపై కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 268/1 కుంట్రపాకం రెవెన్యూ లెక్క దాఖలా, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా, 40 సెంట్లు భూమి తోటిమాన్యంగా 1958 పేరడగలనందు 14 మంది కుంట్ర పాకం దళితులకు ఇచ్చిఉన్నారు. అందులో 20 సెంట్లు వారి అవసరానికి సంబంధించి 1965 మరియు 67 సంవత్సరం మధ్యలో అమ్మకం జరిగినది. మిగిలిన 20 సెంట్ల భూమి వారి ఆధీనంలో ఉండి వ్యవసాయం చేసుకుంటూ ఉండేవారు, తరువాత గ్రామీణ ప్రాంతంలో నీటి ఎద్దడి ఇతర కారణాల చేత వ్యవసాయం చేసుకోకుండా పశువులను కట్టే పాకగా మరియు పెడ దిబ్బగా వారు వాడుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో శ్రీకర హెూమ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ అయిన మిట్టపాలెం శంకర్ రెడ్డి మిట్టపాలెం శ్రీనివాసులు రెడ్డి మరియు మిట్టపాలెం నాగమణి రెడ్డి అందరూ కలిసి సర్వే నంబర్ 284,287, 288, ప్రక్కలున్నటువంటి సర్వే నంబర్లతో కలిపి సుమారు ఆరు ఎకరాల ఇంటి ప్లాట్లు వేసి వెంచర్ ప్రారంభించారు. ఆ వెంచర్‌కి సంబంధించి ప్రధాన దారికోఐసం వారు, బాధితుల 20 సెంట్లు తోటిమాన్యం భూమిని, తప్పుడు రికార్డు సృష్టించి, వాటి ద్వారా తిరుచానూరు పోలీస్ వారిని అనుకూలంగా చేసుకుని ఆ భూమిలో వెంచర్ రోడ్డుకి నిర్మాణ పనులు చేసుకున్నారు.ఈ పనులను తోటిమాన్యం వారసులు

అడ్డుకోగా, తిరుచానూరు సిఐ వారితో అనుచితంగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు.ఈ విషయాన్ని చంద్రగిరి డిఎస్పీకి బాధితులు ఫిర్యాదు చేసినా ఆయన సూచనలు కూడా పరిగణలోకి తీసుకోకుండా సదరు సిఐ వ్యవహరిస్తున్నారు. తరువాత బాధితులు అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహర్ గారిని కలిసి 26వ తేది బాధితులు ఫిర్యాదు చేశారు. ఆయన సూచనలు కూడా పరిగణలోకి తీసుకోకుండా సదరు సీఐ అక్రమ దారులకు సహకరించారు. సోమవారం బాధితులందరూ ఎస్పీ కార్యాలయం వద్ద నిరసనకు తెలియజేస్తూ పోలీస్ వారిపై చర్యలు తీసుకోవాలని, వారి భూమిని అక్రమంగా ఆక్రమించినందుకు నిందితుల పె కేసులు నమోదు చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఎ.ఎస్.పి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగి తిరుపతి రూరల్ మండలం ఎమ్మార్వోని సర్వే చేసి నిందితులపైన కఠినమైనటువంటి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అక్కడ కూడా నిరసన తెలియజేసి వారి డిమాండ్లను తెలిపారు.

# స్కూళ్ల విలీనంపై తల్లిద్రండుల ఆందోళన

**ప్రజాశక్తి కార్వేటినగరం:** ప్రభుత్వం స్కూళ్లను క్లస్టర్ల పేరుతో విలీనం చేయడం సరికాదని, తమ పిల్లలను దూరంగా ఉన్న స్కూళ్లకు పంపలేమని గొల్లకండ్రిగ, కొటార్వేడు ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం పిల్లలతో కలసి తల్లిదండ్రులు నిరసనకు దిగారు. గొల్లకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో 22 మంది, కొటార్వేడు పాఠశాలలో 24 మంది విద్యార్థులుండగా వీరిని సుమారు రెండు నుంచి మూడు కిలో మీటరు దూరంలో ఉన్న కే.ఎం.పురం, కొటార్వేడు దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం సరికాదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే విలీనం చేయడానికి మ్యాపింగ్ చేనట్లుందని చిన్నారుల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. కొటార్వేడు గ్రామం నుంచి రోడ్డుపై ఉన్న కొటార్వేడు దళితవాడలో ఉన్న పాఠశాలకు వెళ్లాలంటే కష్టతరమని తెలిపారు. చిన్నపాటి వర్షాలకు కూడా కొటార్వేడు చెరువు మొరవ పొంగిపొర్లుతుందని దీంతో ఉపాధ్యాయులే విధులకు అతి కష్టం మీద హాజరు కావాల్సి ఉంటుందని అలాంటి చిన్నారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అలాగే రెండు కిలో మీటర్ దూరంలో ఉన్న కేఎం పురం పాఠశాలలకు వెళ్లాలన్నా రెడ్డి చెరువు మొరవ పారుతుందని ఎటు వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పదన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో పేదవిద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తోందని

విమర్శించారు. సుమారు 50 ఏళ్లుగా ఉంటున్న గొలకంబడిక పాఠశాలను కేఎం.పాఠశాలలో విలీనం చేసి పిల్లలను రెండు కిలోమీటర్లు దూరం వరకు నడిపిస్తు న్నారని ఇది మంచి కాదని హెచ్చరించారు. ఇలాంటి ఉన్నత అధికారులు స్పందించి విలీనం చేసిన పాఠశాల లకు వెళ్లాలంటే విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిశీలించాలని, పర్యవేక్షణ లేకుండా సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు విలీనం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గతం 5 సంవత్సర కాలంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు ఏర్పడలేదని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి పూర్వవైభవం తీసుకొచ్చిన ఘనత కూడా జగనన్నదేనని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా బయట ఊరుబడి వద్దు. మన ఊరుబడి ముద్దు, మన ఊరు.. మన బడి అనే నినాదాలతో కూడి ప్లకార్డులతో విద్యార్థుల తల్లితండ్రులు నిరసనకు దిగారు.

## కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలను కలిసిన అనిల్

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** మండల కాంగ్రెస్ నాయకులు బిజే.అనిల్ సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తల స్థితిగతుల గురించి వివరించారు. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజలపక్షం
వైద్యరంగం
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - తిరుపతి
16 పేజీలు
01.07.2025 మంగళవారం





# వైద్యులకు వందనం

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

**ప్రపంచం యావత్తూ ఇపుడు వైద్యులవైపు చూస్తోంది. రకరకాలుగా ప్రజల్ని పీడించిన కోవిడ్-19 మహమ్మారి బారి నుంచి తమను రక్షించింది వైద్యులేనని సమాజం నమ్మింది. సునామిలా ప్రపంచాన్ని చుట్టేసి అతలాకుతలం చేసిన కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలు అందించిన వైద్యులకు శిరస్సు వంచి మోకరిల్లింది. మృత్యువు అంచుల్లోకి వెళ్లుతున్న ప్రజలకు తమ చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన వైద్యులను దేవుళ్లుగా కొలుస్తోంది. కరోనా నుంచి మానవాళిని రక్షించేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెడుతున్న వారికి చేతులెత్తి మొక్కుతోంది. . వైద్యో నారాయణ హరి అన్నది అందుకే అని ప్రతి ఒకరూ భావిస్తున్నారు. వైద్యులు మీకు వందనం... జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్బంగా వారి సేవలను మననం చేసుకోవడం మన కర్తవ్యం. ప్రముఖ వైద్యుడు, స్వతంత్ర్య సమరయోధులు డాక్టరు బిసి రాయ్ జన్మదినం సందర్బంగా డాక్టర్స్ డేను జరుపుకుంటున్నాం..**

**వైద్య వృత్తికి ఆదర్శం డాక్టరు బిసి.రాయ్**

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు. బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధి వైద్యులు డాక్టరు బిదాస్ చంద్రరాయ్ (బిసి రాయ్). జూలై 1న జన్మించారు. యాదృశ్చికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుంచి దేవంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. డాక్టర్ రాయ్ 1882 జూలై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల బారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కలకత్తా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అద్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962, జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

**రోగి వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు**

డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్యవృత్తిని సేవాదృక్పథం, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించడానికి కృషి చేయాలి. నాడు రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి చూస్తున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు- రోగి సంబంధం వాణిజ్య అంశంగా తయారైంది. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆర్యోగం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల అధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు డబ్బులు ఖర్చు చేసేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు పెద్ద పీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్ని శోధించి రోగానికి కారణాలేమిటో ఖచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్స్ బాగా పెరిగిపోయాయి. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మరుగునపడ్డాయి. మరోవైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికి, వైద్యునికి మధ్య అంతరం పెరుగుతోంది. అలాగే వైద్యంలో ఆధునీకరణ ఫలితాలు, నూతన ఆవిష్కరణలు, సామాన్యులకు అందడం లేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్యరంగాన్నీ బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈ రంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అమలవుతోంది. వైద్య విద్యాబ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యతనిస్తున్నాయి. డబ్బున్నవారికి, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బులు రాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు వైద్యరంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్యరంగంలో అభివృద్ధిని రెండు ఫార్ములాలుగా చూడొచ్చు. మంచి చెడు రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తొలిదశలో ఆస్పత్రికి రావడమే కీలకం

అంకాలజీ సర్జన్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే క్యాన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని విజయవాడ మణిపాల్ ఆస్పత్రి అంకాలజీ సర్జన్, రోబటిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90శాతం వరకు క్యాన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండవ దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3 వ దశలో ఇది 40నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గవ దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని డాక్టర్ ధర్మేంద్ర కుమార్ అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

**ప్రశ్న: కేన్సర్ అంటే ఏమిటి?**

జవాబు: కేన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ క్యాన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

**ప్ర: కేన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?**

జ: కేన్సర్ రావడానికి ఒక కారణం అంటూ లేదు. కుటుంబంలో అప్పటికే క్యాన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగత్రాగడం, మద్యపానం,) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు ( హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా క్యాన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించే అవకాశమూ ఉంది.

**ప్ర: మనదేశంలో ఎక్కువగా కనిపించే కేన్సర్లు ఏవి?**

జ: ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక కేన్సర్ అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం,మసాల వంటలతో పాటు ఊరగాయ పచ్చళ్లు ఎక్కువగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం, అలాగే పురుషులలో ఎక్కువగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ కేన్సర్ కనిపిస్తున్నాయి. . స్త్రీలలో రొమ్ము కేన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ కేన్సర్లు ఉన్నాయి.

**ప్ర : కేన్సర్‌ను ఎలా గుర్తించాలి?**

జ : ప్రతి కేన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు కేన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి కేన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము కేన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో దగ్గు, ఛాతీ నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ క్యాన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక కేన్సర్‌కు ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ క్యాన్సర్‌కు చేతుల మీద మచ్చలు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తస్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు కేన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం, కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి.గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లలో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే కేన్సర్ ఉన్నట్లు కాదు. కానీ, ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాల మేలు.

**ప్ర: కేన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు?**

జ: బ్లడ్ క్యాన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ కేన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సి ఉంటుంది. అనుమానాస్పద గడ్డకు సూది పరీక్ష (ఎఫ్‌ఎన్‌ఎసి) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత కేన్సర్ దశను (స్టేజింగ్)పెట్ లేదా సిటి స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాతది అత్యంత కీలకమైన ఘట్టం! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాలజిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. ఈ సమావేశంలో రోగి ఆరోగ్యం, కేన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు.

కేన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.

**ప్ర: కేన్సర్ చికిత్సా విధానాలు వివరించండి**

జ: కేన్సర్ చికిత్స మూడు ప్రధాన విభాగాలుగా ఉంటుంది,. . శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించడం, మందుల ద్వారా కేన్సర్ కణాలను చంపడం, రేడియేషన్ థెరపీ ద్వారా కేన్సర్ కణాలను నాశనం చేయడం వంటివి. కేన్సర్ స్థితిని బట్టి కొందరికి ఈ మూడు చేయవలసి రావచ్చు. మరికొందరికి ఆ అవసరం రాకపోవచ్చు. వీటితో పాటు ఇమ్యూనోథెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి. సర్జరీలలో కూడా రోబోటిక్ సర్జరీ, మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ (తక్కువ కోత) ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు ఉన్నాయి. దశ, రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం బట్టి చికిత్స మారుతుంది. కొన్ని రకాల కేన్సర్లకు సర్జరీ అవసరం కూడా ఉండకపోవచ్చు. రెక్టల్ కేన్సర్లలో (మల ద్వార) కొన్ని రకాలకు ఇమ్యునోథెరపి ద్వారా పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉంది. వీరికి మాలిక్యులర్ టెస్ట్ చేస్తాం. దీనికి పాజిటివ్‌గా వస్తే ఇమ్యునో థెరపి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. ప్రస్తుతం మాలిక్యులర్ బేస్డ్ ట్రీట్‌మెంట్ కీలకంగా మారుతోంది.

**ప్ర: క్యాన్సర్ వచ్చిన భాగాన్ని పూర్తిగా తొలగించాల్సిదేనా?**

జ : కాదు. ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ ఇదే. రొమ్ము క్యాన్సర్ వస్తే గతంలో దానిని పూర్తిగా తొలగించడమే మార్గమని భావించేవారు. ఇప్పుడు రొమ్మును తొలగించాల్సిన అవసరం లేదు. క్యాన్సర్ గడ్డను మాత్రమే ఇప్పుడు తొలగిస్తున్నాం. మిగిలిన రొమ్మును సర్జరీకి ముందు ఉన్న ఆకారంలోకి తీసుకువచ్చి, కాస్మటిక్ రిజల్ట్ తీసుకువచ్చి వైద్యం చేస్తున్నాం. అదే విధంగా ఊపిరితిత్తులకు క్యాన్సర్ వస్తే గతంలో ఎక్కువ భాగాన్ని తొలగించేవారు. ఇప్పుడు క్యాన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే తీసివేస్తున్నాం. రెక్టల్ క్యాన్సర్లలో కూడా గతంలో పూర్తిగా పేగును తొలగించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితిమారింది. పెద్దపేగు (కొలాన్) క్యాన్సర్‌లో గతంలో మలాన్ని తీసుకువచ్చే భాగాలను బయటకు పెట్టేవారు. దీంతో చాలా మంది ఆ సర్జరీ చేసుకోవడానికి సిద్ధపడేవారు కారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. రోబోటిక్ సర్జరీ, స్టాపులర్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడంతో 95శాతం కేసులలో అటువంటి అవసరం రావడం లేదు.

**ప్ర: రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?**

జ: గతంలో పొట్ట పేగుకు క్యాన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్‌కు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాదు. రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

**ప్ర: క్యాన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?**

జ: క్యాన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటి, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించగలుగుతున్నాం. ఫలితంగా చాలాచిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

**ప్ర : 4వ దశ క్యాన్సర్‌కు ఇప్పటికీ చికిత్సలేదా?**

జ: క్యాన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. హెచ్ఐపిఇసి సర్జరీ ద్వారా కడుపు, అండాశయ క్యాన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు

**ప్ర: క్యాన్సర్‌కు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?**

జ : మహిళలో సర్వైకల్ (గర్భసంచి ముఖద్వార) క్యానర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణకోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వలన గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే, 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు ( మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ క్యాన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే క్యాన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

**ప్ర: ప్రభుత్వ ఆస్పత్రులలో క్యాన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?**

జ: ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. క్యాన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌ఎటిసిఐ క్యాన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు ఉన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని అస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

**ప్ర: క్యాన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా! ..?**

జ: ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్‌ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ క్యాన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్థోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వైదం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే క్యాన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

**ప్ర క్యాన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?**

జ: పొగత్రాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ క్యాన్సర్లకోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు , నోటి క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

**ప్ర : భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?**

జవాబు: భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ క్యాన్సర్ మాదిరిగా ఇతర క్యాన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

**ప్ర: చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని సంప్రదిస్తూ ఉండాలా?**

జ: ఇది చాలా ముఖ్యం. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సంర ప్రతి మూడు నెలలకోసారి, రెండు, మూడు సంవత్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి. నాలుగు-ఐదు సంవత్సరాల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడ్ని రోగి కలవాల్సిఉంటుంది.

**ప్ర: క్యాన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?**

జ: కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతో కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచింది. అదే విధంగా క్యాన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తే బాగుంటుంది.

## ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్

**ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ**

పింక్ బస్సుల ద్వారా మహిళల కోసం ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం బిఎన్ కండ్రిగ పిహెచ్‌సి పరిధిలోని పుత్తేరి, గాజుల పెళ్లూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. జులై 1న బంగారుపేట, చింతగుంట, పాపమాంబాపురం, 3న జంగాలపల్లి, పారవోలు, 4న పాలంకోట, సోమసానిగుంటల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ ఉదయకుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు జి.రామ్మూర్తి, గంగయ్య, కార్యదర్శులు నాగార్జున, మీన, స్థానిక నాయకులు పార్థసారథి, రాజేంద్ర, భాస్కర్, సూపర్వైజర్ జ్యోతి, సిహెచ్‌వోలు వెంకటేశ్వర్లు, ఎం.నేత్ర, ఏఎన్‌ఎంలు సుజనరాణి, రేవతి, దీప పాల్గొన్నారు.

# దంత సమస్యల పరిష్కారానికి చిరునామా 'కాకర్ల'

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

దంత సమస్యల పరిష్కారానికి సరైన చిరునామా 'కాకర్ల డెంటల్' హాస్పటల్ అని ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టరు సుబ్బరాజు కాకర్ల తెలిపారు. ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని పిఎల్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్ పక్కనున్న కాకర్ల డెంటల్ హాస్పటల్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ యాక్షన్ 3డి టెక్నాలజీ కృత్రిమ మేథస్సు (ఏ1)తో దంత సమస్యలకు చికిత్సను అందిస్తున్నారు. దంత సమస్య అనేది ఇటీవల కాలంలో ఎక్కువయ్యిందని, ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయకుండా వెంటనే దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యాన్ని అందించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కాకర్ల డెంటల్ హాస్పటల్‌ను స్థాపించామన్నారు. తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 7396031313 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## ప్రత్యేకతలు

- రైల్వే, టిటిడి, ఈహెచ్‌ఎస్, ఈఎస్‌ఐ, ఏపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు స్కీమ్స్.
- జనరల్ డెంటస్ట్రీ.
- ఓరల్ అండ్ మక్సిలోఫెషియల్ సర్జరీ.
- ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ.
- పెడోడాంటిక్స్ అండ్ ప్రెవెంటీవ్ డెంటస్ట్రీ.
- పెర్లోడాంటాలజీ.
- ఆర్థోడాంటిక్స్ అండ్ డెంటోఫెసియల్ ఆర్థోపెడిక్స్.
- ప్రోస్తోడాంటిక్స్ వైద్యసేవలు.

# 'సన్‌ప్రైమ్'లో నాణ్యమైన వైద్యం

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

అత్యాధునిక వైద్య పరికరాలు. సరికొత్త సాంకేతిక నైపుణ్యాన్ని అందపుచ్చుకున్న అనుభవజ్ఞులైన పలు విభాగాల నిపుణులతో నాణ్యమైన వైద్యాన్ని 'సన్‌ప్రైమ్' మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో రోగులకు అందిస్తున్నామని ఆ ఆసుపత్రి అధినేతలు డాక్టరు గజ్జల మహేష్‌రెడ్డి, డాక్టరు టిజి.పూర్ణ గణేష్, డాక్టరు కె.అనిత తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని డీమార్టుకు సమీపంలో అపూర్వ సూపర్ స్టోర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌ప్రైమ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వద్ద వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మారిన ఆరోగ్య అలవాట్లు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఇంటిలోనూ ఆరోగ్య సమస్యలు తప్పడం లేదు. చిన్నచితక వ్యాధులకు అక్కడక్కడ వైద్యంతో సరిపెట్టుకుంటున్న రోగులు, దీర్ఘకాలిక, పెద్ద పెద్ద సమస్యలకు చికిత్స తీసుకునేందుకు కార్పొరేట్ వైద్యం కోసం గ్రేటర్ నగరాల బాట పడుతున్నారు. తిరుపతి నుంచి బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాదు వంటి నగరాలకు వెళ్లుతున్నారు. ఇలాంటి వాటిని దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ వైద్యాన్ని, అన్ని రకాల వైద్యాన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో అనేక విభాగాల వైద్యబృందంతో కలిపి సన్‌ప్రైమ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను అత్యంత విశాలమైన ప్రాంతంలో, సరికొత్త వైద్య పరికరాలతో, మంచి మౌళిక వసతులతో ఏర్పాటు చేశామన్నారు. ఐదు అంతస్తుల భవనంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుపతి నగరంలో ఇప్పటి వరకు తిరుపతి నగరం నడిబొడ్డున, దక్షిణం వైపున ఎక్కువగా ఆసుపత్రులు ఉన్నాయని, మొట్టమొదటిసారిగా ఉత్తరం వైపు ఎయిర్‌బైపాస్‌రోడ్డు మార్గంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0877 2226177, 9533544544 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## ప్రత్యేకతలు...

- గుండె జబ్బుల చికిత్స.
- యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి
- బైపాస్‌సర్జరీ,స్టంట్‌లు అమర్చుట
- స్ట్రోక్‌యూనిట్
- ల్యాపరోస్కోపిక్ సర్జరీలు
- బర్న్స్ కేర్ అండ్ పెయిన్ మెడిసిన్.
- పురుగుల మందు, సూపర్ వాజ్‌మాల్, పాయిజనింగ్
- డయాబెటిక్ ఫుట్‌కేర్
- లైపోసక్షన్ సర్జరీస్
- ఆంకాలజి అండ్ కేన్సర్ చికిత్స
- పక్షవాత మెదడుకు సంబందించిన వ్యాధులు
- ఇన్ఫెర్టిలిటి, హైరిస్క్ ప్రెగ్నెన్సీ
- సాధారణ కాన్పులు, గర్భాశయ వ్యాధుల చికిత్స
- గర్భసంచి, సిజేరియన్ ఆపరేషన్లు.
- నొప్పిలేని కాన్పులు మా ప్రత్యేకత.
- సంతానం లేని వారికి చికిత్స
- ఊపిరితిత్తుల నెమ్ము, తీవ్రమైన ఉబ్బసం
- క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ ఇఎన్‌టి
- మూత్రపిండ సమస్యలు
- కిడ్నీలో రాళ్లు
- ప్రాణాంతక జ్వరాలు
- మాస్టర్ హెల్త్ చెకప్
- ఎముకల మరియు కీళ్ల మార్పిడి చికిత్స
- ఆర్థోస్కోపి సర్జరి అండ్ స్పోర్ట్స్ మెడిసిన్
- మెదడు, వెన్నుముక నరాల శస్త్రచికిత్స
- ఐసియు అండ్ వెంటిలేటర్.
- 2డి ఎకో అండ్ టిఎంటి
- 24 గంటలు క్యాథ్‌ల్యాబ్, ఆల్ ఎమర్జెన్సీ కేర్
- లేబర్ రూమ్ అండ్ అల్ట్రాసౌండ్
- లామినార్ ఓటి
- డయాలసిస్ అండ్ క్యాజువాలిటి
- 24 గంటలు ఫార్మసీ, ల్యాబ్ సౌకర్యం.
- ఫిజియోథెరపీ అండ్ డిజిటల్ ఎక్సరే

## ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

**ప్రజాశక్తి - తొట్టంబేడు :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పేర్కొన్నారు. మండలంలోని గుండేలి గుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మస్తాన్‌ను ఆయన సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# 'గంటా'లో మూర్ఛ వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స




**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** గంటా న్యూరో హాస్పిటల్‌లో మూర్ఛవ్యాధి గ్రస్తులకు మెరుగైన చికిత్సనందిస్తున్నామని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు గంటా రాజశేఖర్ తెలిపారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ప్రేమానంద హాస్పిటల్‌కు పక్కనున్న గంటా న్యూరో హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మూర్ఛవ్యాధి పట్ల మూఢ నమ్మకాలను నమ్మి అపోహలు పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యలను సంప్రదించి వారి సలహా మేరకు సరైన మందులను వాడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. తమ ఆసుపత్రిలో నరాల జబ్బులకు అత్యధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తలనొప్పి, పక్షవాతము, మతి మరుపు, నరములు తిమురులు, మానసిక వైకల్యం, నడుము, మెడ, కండరాల నొప్పులు, మూర్ఛవ్యాధి, వణుకువ్యాధి, నరాల బలహీనత, కళ్లు తిరగడం, వింతప్రవర్తనలు, సంబంధించిన వారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామన్నారు. 2018 నుంచి తిరుపతిలో గంటా న్యూరో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. నగరంలో 24 గంటలు క్రిటికల్ కేర్ అండ్ బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్‌ను మా ఆసుపత్రి ద్వారా అందుబాటులో ఉంచామన్నారు. అత్యాదునిక వైద్య పరికరాలతో, అందరికి అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఫీజులతో అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిల్లో సైతం క్రమతప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్యం అందిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రప్రథమంగా వీడియో ఈసిజితో పెద్దలకు, పిల్లలకు, మూర్ఛవ్యాధి నిర్ధారణ, చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నరముల బలహీనత, తిముర్లు, మంటలకు సంబంధించిన వైద్య పరీక్షలు. నరములు, కండరాల పరీక్ష, కంటి నరం పరీక్ష, వినికిడి పరీక్ష, చిన్నపిల్లల ఎదుగుదల లోపం, బుద్ధిమాంధ్యం పిల్లలకు చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 6304862259 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

### మాప్రత్యేకతలు:-

- స్ట్రోక్ ఐసియు కలదు
- ఇఇజి (ఎలక్ట్రోఎన్‌ఫలోగ్రామ్) మూర్ఛ,మెదడు, నరముల జబ్బులకు, తననొప్పి సంబంధిత మెదడు పరీక్షలు.
- ఎన్‌సిఎస్(నర్వ్ కండక్షన్ స్టడీస్)-నరముల బలహీనత, నరములు తిమురులు మొదలగు జబ్బులు కనుగొను నరముల పరీక్షలు.
- ఎస్ఎస్ఇపి (సొమోటో,సెన్సరి ఎవోక్డ్ పొటెన్షియల్)-వెన్నుపూస పరీక్షలు.
- బిఇఎఆర్(బ్రైన్ స్టీమ్ అడిలోరి ఎవోక్డ్ రెస్పాన్స్)తల తిరుగుడు, చిన్నపిల్లకు నరముల పరీక్షలు.
- విఇపి(విజువల్‌ఎవోక్డ్ పాటెన్షియల్)-కంటి చూపు నరముల పరీక్షలు.
- మొబైల్ ఎక్స్‌రే యూనిట్.
- ఫిజియోథెరఫి.
- 24గంటలు అత్యవసర కేసులు చూడబడును.




# ప్రజల నమ్మకం వాసు కార్డియాక్ కేర్ సొంతం

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ** పేద రోగులకు పెన్నిధిగా ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజులతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ వారి నమ్మకం వాసు కార్డియాక్ కేర్ సొంతం అని ఆ హాస్పిటల్ అధినేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసు దేవ శెట్టి పేర్కొన్నారు. స్థానిక లీలామహల్ సర్కిల్ వద్దనున్న వాసు కార్డియాక్ కేర్ ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ డాక్టరుగా 22 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవంతో, 13 సంవత్సరాల గుండె శస్త్రచికిత్సలలో అనుభవం గడించి, మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకు తాను నిర్వహించిన ఎంజియోగ్రామ్‌లలో ఎవ్వరికీ ఎలాంటి ప్రాణపాయం కలుగలేదన్నారు. ఏంజి యోప్లాస్టీ విధానాల్లో (స్టెంట్‌లు వేయడడంలో) అతి తక్కువ మరణాలు (1శాతం కన్న తక్కువ) అని అన్ని సమయాల్లో హామీ ఇవ్వగలనని ధీమా వ్యక్తం చేశారు. లెఫ్ట్ మెయిన్ అండ్ కాంప్లెక్స్ కొరోనరి ఇంటర్వెన్షన్‌పై దక్షిణ కొరియా, సియోల్‌లో ప్రత్యేమైన శిక్షణ గడించినట్లు వెల్లడించారు. గుండెలోని రంధ్రాలు (ఎఎస్‌డి, విఎస్‌డి, పిడిఏ) మూసివేత చికిత్సలు, పేస్‌మేకర్ థెరపీలలో సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. స్విమ్స్ డిఎం కార్డియాలజీ ప్రవేశపరీక్షలో స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించి, జనరల్ మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ పొందానని తెలిపారు. నిష్ఠార్థమైన ఏకాగ్రతతో తను గడించిన అనుభవాన్ని రంగరించి, తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో వాసు కార్డియాక్ కేర్‌ను స్థాపించామన్నారు. అతి తక్కువ కాలంలో రోగుల మన్నలను అందుకుని, మహా నగరాలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలను ఆధ్యాత్మిక నగరానికి తీసుకొచ్చి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నామన్నారు. గుండె పోటును ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని పేర్కొన్నారు. గుండె జబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఆయన క్లుప్తంగా వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. నిరంతరం పనిచేసే గుండెకు వ్యాధులు రావచ్చని పేర్కొన్నారు. గుండె అవటాలు, గుండెలోనే కరెంటు వ్యవస్థ పెరికారియం (గుండె పై ఉండే పొర) కరోనరి రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు) ఇలా గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండె పోటు ( హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ పరీక్షలు చేయించిన తర్వాత డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్య వుండదన్నారు.

### గుండెపోటు లక్షణాలు

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లు గాను, మెలి పెట్టినట్లు గాను నొప్పి ఉండవచ్చు. ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెదడు నొప్పి, తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండె పోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగ నిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం, మొదలైనవి పాటించాలి. గుండెపోటు విషయంలో ఆలస్యం చేయరాదు. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలో గుండెజబ్బులు డాక్టర్ను సంప్రదించి, తగిన వైద్యం చేయించాలన్నారు. గుండెకు సంబంధించి అన్ని రకాల వైద్యం మా ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తమ ఆసుపత్రిలో గుండె జబ్బులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఆస్పత్రి ప్రత్యేకతలు

- సంపూర్ణ గుండె చికిత్స, ఈసిజి
- ఎకో అండ్ కలర్ చిన్నపిల్లల గుండె స్కానింగ్.
- ట్రెస్ట్ టి అండర్1 వెంటిలేటర్ సదుపాయం
- 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం.

### ఉచిత వైద్య శిబిరాలు...

కార్డియాక్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల పై ఎప్పటికప్పుడు పల్లెలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ వాసు దేవ శెట్టి పేర్కొన్నారు. సెప్టెంబర్ 25న వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, బిపి షుగర్ వ్యాధులు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశామని పేర్కొన్నారు. గుండె పోటు (హార్ట్ ఎటాక్ సంబంధించిన విశిష్ట సేవలను అందిస్తోంది) సంబంధించిన వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు చేస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు 0877 2272666 ఫోను నెంబరును సంప్రదించాలని కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

N. Rajasekhar (Raju)
B.Com

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ**: ప్రజల ఆరోగ్యమే ప్రధానమని ఆదాయం ఆ తర్వాతేనని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ వీరేంద్ర సర్జికల్స్ అండ్ కెమికల్స్ అధినేత ఎన్ రాజశేఖర్ స్పష్టం చేశారు. తిరుపతి నగరం స్థానిక దొడ్డాపురం వీధి తన కార్యాలయంలో ఈసందర్భంగా ఆయన "ప్రజాశక్తి"తో మాట్లాడుతూ. ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని చెప్పారు. విద్యార్థి కావచ్చు, రాజకీయవేత్త కావచ్చు, వ్యాపారి కావచ్చు, చిన్న ఉద్యోగి కావచ్చు, ఏ వృత్తిలో ఉన్నా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మించి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుంటే ఏ వృత్తిలోనూ రాణించలేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. 8 సంవత్స రాలుగా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వైద్యుల సలహాలు, సూచనల మేరకు నాణ్యమైన మందులను రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని వివరిం చారు. తమ సంస్థ ద్వారా మందుల నుంచి ఆస్పత్రికి సంబంధించిన అన్ని పరికరాలను సరఫరా చేస్తామన్నారు. విజయవాడ నుంచి తిరుపతి వరకు అన్నిరకాల నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చా మన్నారు. నిరుపేద లకు రాయితీలతో కూడిన మందులను అందిస్తున్నామని వెల్లడించారు. మెడికల్ షాపులు, మెడికల్ రెప్స్, తమ ఆదరిస్తున్న వినియోగదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. తమకు స్పాన్ డయాగ్నొస్టిక్ లిమిటెడ్, తులిప్ గ్రూప్, అస్సూరెక్స్ బయోమెడికల్, రోచి డయాగ్నొస్టిక్, ఎక్సెల్ డయాగ్నొస్టిక్, బయోసిస్టమ్స్ డయాగ్నొస్టిక్, కలర్‌మీటర్స్ బయోషీల్డ్స్, మైక్రోస్కోప్స్, సెంట్రిఫ్యూజెస్ (రెమి), రేపియో డయాగ్నొస్టిక్, అబాట్ హెల్త్‌కేర్, డెప్యూటీ ఇంప్లాంట్స్ ఎస్.హెచ్ హాస్పిటల్ కు సంబంధించి అన్ని రకాల పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్ని సూచించారు. వివరాలకు ఫోన్ నెంబర్ 08772225577ను సంప్రదించాలని కోరారు.

# చర్మవ్యాధులతో చాలా జాగ్రత్త

**స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మధుసూదన్ రావు**

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

చర్మవ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రావు సూచించారు. కాలానుగుణంగా శరీరం పట్ల జాగ్రత్తలు తీసుకుంటే చర్మం పదికాలాలు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. వర్షాకాలం, చలికాలంలో ప్రధానంగా చర్మ సమస్యలు తలెత్తుతాయని ఆయన తెలిపారు. తేమ తగ్గడం, చర్మం పొడిబారడం, దురద, పగుళ్లు, చల్లటి, పొడి గాలుల కారణంగా చర్మం సహజమైన రక్షణ పొర దెబ్బతింటుందని అన్నారు. వర్షాకాలంలో అధిక తేమ కారణంగా బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి పెరిగి చర్మ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ, చర్మం జిగటగా మారి మొటిమలు, దద్దుర్లు, దురదలాంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. అదేవిధంగా సొరియాసిస్ వంటి చర్మ వ్యాధులు చలికాలంలో తీవ్రతరం కావచ్చనీ, వీలైనన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల చర్మ సమస్యల నుండి బయటపడొచ్చని సూచించారు.

**చర్మ సమస్యల నివారణా చిట్కాలు:**

- చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచడానికి మాయిశ్చరైజర్లను, నూనెలను (కొబ్బరి నూనె, గ్లిజరిన్) క్రమం తప్పకుండా ఉపయోగించాలి.
- పుష్కలంగా నీరు తాగాలి. శరీరానికి తేమను అందించే ఆహారాలను తీసుకోవాలి.
- చర్మం సహజ తేమను కాపాడటానికి సున్నితమైన క్లెన్సర్లను వాడాలి.
- సూర్యరశ్మి నుంచి రక్షణ పొందే దుస్తులు వినియోగించాలి.



## 'ఓం సుపథం'లో చిన్నారుల
# ఆరోగ్యానికి భరోసా

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** ప్రతి ఇంటిలో చిరునవ్వులు వెల్లి విరాయలలంటే ముఖ్యం చిన్నారు. చిరునవ్వుల చిన్నారుల ఆరోగ్య భరోసాను 'ఓం సుపథం' మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందిస్తుందని ఆ ఆసుపత్రి అధినేత, ప్రముఖ చిల్డ్రన్స్ సర్జన్ డాక్టరు విఠల్ మోహన్ తెలిపారు. స్థానిక భవాని నగర్‌లోని మయూరా స్వీట్స్ దగ్గర కెఎఫ్‌సి చికెన్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఓం సుపథం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రాయలసీమలోని పిల్లలకు ప్రాణదాతగా గత రెండు దశాబ్ధాలకు పైగా రాయలసీమ ప్రాంత చిన్నారులకు ఆశాజ్యోతిగా నిలిచామన్నారు. 40,000 కు పైగా విజయవంతమైన శస్త్ర చికిత్సల, విశేషమైన రికార్డుతో, లెక్కలేనన్ని కుటుంబాల జీవితాలను మార్చి, మినిమల్లీ ఇన్వాసివ్ ప్రొసీజర్‌లలో ప్రత్యేకత కలిగిన డాక్టర్.విఠల్‌మోహన్ ఇందులో మార్గదర్శకుడు.

**లాపరోస్కోపీ:** అపెండిసైటిస్, హెర్నియాలు, ఇతర పొత్తికడుపు సమస్యలను తక్కువ మచ్చలతో పరిష్కరించడం.

**బ్రోంకోస్కోపీ:** విదేశీ శరీర ఆకాంక్షతో సహా వాయుమార్గ అడ్డంకుల కోసం ప్రాణాలను రక్షించే జోక్యాలను చేయడం.

**థొరాకోస్కోపీ:** ఛాతీ శస్త్ర చికిత్సలలో విశేష అనుభవం కల్గిన వైద్యులు అదుబాటులో ఉన్నారనన్నారు.

**సిస్టోస్కోపీ, వెసికోస్కోపీ:** సంక్లిష్ట మూత్ర నాళ సమస్యలకు ఎంతో నైపుణ్యం కల్గిన వైద్యులచే చికిత్స అందిస్తున్నామన్నారు. జనన లోపాలు, గాయం, చిన్ననాటి క్యాన్సర్‌లు, సంక్లిష్ట యూరాలజికల్ డిజార్డర్‌లతో సహా అనేక రకాల పీడియాట్రిక్ పరిస్థితులకు వైద్యం అందిస్తూ, ప్రాథమిక బీ వంటి సవాలు కేసులను నిర్వహించగల సామర్థ్యం ఈ ఆసుపత్రి ప్రత్యేకత అన్నారు. అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌లో అనేక ప్రచురణలు, ప్రముఖ పీడియాట్రిక్ సర్జరీ పాఠ్యపుస్తకాలకు తాను చేసిన కృషిలో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అంకితబావం గల వైద్యులచే చికిత్స అందిస్తూ ఆంధ్రప్రదేశ్ హెల్త్‌కేర్ ట్రస్ట్ నుండి ప్రతిష్టాత్మకమైన "బెస్ట్ పీడియాట్రిక్ సర్జికల్ సర్వీస్ ప్రొవైడర్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అవార్డుతో గుర్తింపు లభించింది. మీరు మీ పిల్లల కోసం నిపుణుడు, కరుణతో కూడిన సంరక్షణను తప్పనిసరిగా ఓం సుపథం ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. సరకొత్త అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్య పరికరాలతో చిన్నారుల అనేక రకాల జబ్బులకు ఇక్కడ నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. ప్రముఖ కీల్లవ్యాధి నిపుణులు, 23 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావుచే ఆర్థోపెడిక్ సమస్యలకు వైద్యం అందిస్తున్నామన్నారు. 24 గంటలు అన్ని రకాల విరిగిన ఎముకలు, జాయింట్ సర్జరీలు చేయబడును. మోకాళ్ల మార్పిడి, తుంటి ఎంముక మార్పిడి, ఆర్థోస్కోపి ద్వారా కుట్లు లేకుండా ఆపరేషన్‌లు, వెన్నెముకకు సంబంధించిన ఆపరేషన్లు, రిజనరేటివ్ ఆర్థోపెడిక్స్ (పిఆర్‌పి), క్రీడా గాయాలకు, నరాలు, కండరాల శస్త్ర చికిత్స, చిన్న పిల్లలకు అంగవైకల్య ఎముకల చికిత్స అందిస్తున్నామని తెలిపారు. రోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9059222499, 8886686999, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# కీళ్ల నొప్పులను అశ్రద్ధ చేయకండి

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** కీళ్ల నొప్పులను అశ్రద్ధ చేయకండి, ఏదైన సమస్య వచ్చిన వెంటనే వైద్యుడిని సంప్రదించి, ఆయన సూచనల మేరకు చికిత్స తీసుకోవాలని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు డాక్టరు మారుతికృష్ణ తెలిపారు. స్థానిక ఆర్‌టిసి సెంట్రల్ బస్టాండు సమీపంలోని ఓవర్‌బ్రిడ్జి పక్కనున్న మినర్వగ్రాండ్, ఆర్‌ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ పక్కన ఇటీవల ఏర్పాటు చేసిన శ్రీమారుతి హాస్పిటల్ న్యూ బిల్డింగ్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది వయస్సులోనైనా సంభవించే ఆటో ఇమ్యూన్ ఆర్థరైటిస్‌లో ఒకటి. ఇది 30-50 సంవత్సరాల మధ్య మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. కంప్యూటర్ కీ బోర్డ్ నొక్కేవారిలోనూ ఈ తరహా నొప్పులు ఉంటాయన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది దీర్ఘకాలికమైన వ్యాధి. చేతులు, కాళ్లతో సహా అనేక కీళ్లను ప్రబావితం చేసే ఒక బాధాకరమైన అనారోగ్య సమస్య. ఈ సమస్య ఉన్నప్పుడు కీళ్లలో ఒకరకమైన మంట కల్గుతుంది. దీంతో నడవాలన్నా, పని చేయాలన్నా కష్టంగా ఉంటుంది. విచిత్రం ఏమిటంటే మనల్ని వివిధ రోగాల బారి నుంచి కాపాడే మన శరీరంలోని రోగ నిరోధక శక్తే ఈ రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్య ఉన్నప్పుడు రోగ నిరోధక శక్తి శరీరంలోని తన స్వంత కణజాలాలపై దాడి చేస్తుంది. తీవ్రమైన సందర్భాల్లో అంతర్గత అవయవాలపైనా దాడి చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి ఉన్న వారిలో కీళ్ల లైనింగ్‌లు దెబ్బతింటాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో బాధాకరమైన నొప్పి, వాపు వస్తుంది. చాలా కాలం పాటు రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను అనుభవిస్తే చివరకు అది ఎముకల కోతకు, కీళ్ల వైకల్యానికి కారణమవుతంది. ఈ వ్యాధికి ఇంత వరకు చికిత్స లేదు. ఒకసారి ఎవ్వరికైన కల్గితే వారసత్వంగా తమ కుటుంబంలో తర్వాతి తరం వారినీ ఈ సమస్య వేధించే అవకాశం ఉంది. అయితే లక్షణాలు తెలిసినప్పుడు మొదటి 3, 4 నెలల్లో పిజియోథెరపీ, కొన్ని యాంటీ-రుమాటిక్ డ్రగ్స్ వాడుతూ దూకుడుగా నివారణ ప్రయత్నాలు చేస్తే ఈ వ్యాధి వృద్ధి చెందకుండా మందగించడంలో సహాయపడుతుందని తెలిపారు.

### ప్రారంభ దశలో రుమటాయిడ్ ఆర్థరైటిస్ లక్షణాలు..

-మోచేతులు, మోకాళ్లు, మణికట్టు, వేళ్లు ఇతర కీళ్లలో వాపు లేదు నొప్పి ఉంటుంది. ప్రభావిత బాగాలు సున్నితంగా మారుతాయి.

-కొంతమందికి మోకాలు, మోచేయి, చీల మండలాల్లో ఏదో ఒకచోట మాత్రమే నొప్పులు ఉండవచ్చు.

-రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నప్పుడు తెల్లవారు జామున కీళ్లు గట్టిగా కట్టెలాగా మారుతాయి. 30 నిమిషాలు, అంతకంటే ఎక్కువ సేపు కదిలించలేనట్లుగా అనిపిస్తుంది.

-వృద్ధులు, 60ఏళ్లు పైబడిన వారిలో స్వల్ప జ్వరం, కండరాల నొప్పులు, అలసట, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయి.

-ఈ వ్యాధిలో పాలింద్రోమిక్ ఆర్‌ఏ అనేది మరొక అసాధారణ రూపం. ఇది ఉన్నప్పుడు కీళ్ల నొప్పులు ఒక రోజు కొద్దిసేపు ఉంటాయి. ఆ తర్వాత అంతా మామూలుగానే అనిపించినా కొన్ని రోజుల తర్వాత మళ్లీ అదే పరిస్థితి పునరావృతం అవుతుంది.

### రోగ నిర్ధారణ-నివారణ

రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధిని ఎదుర్కొవాలంటే ఖచ్చితంగా సరైన వైద్య సహాయం తీసుకోవాలి. ఒక వ్యక్తికి 6 వారాల కంటే ఎక్కువ కాలం పాటు కీళ్ల నొప్పులు ఉంటే, అవి రెండు వైపులా కలుగుతుంటే పైన పేర్కొన్న లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి, వైద్యులను సంప్రదించాలన్నారు. కొన్ని రకాల రక్తపరీక్షలు, కాలేయం, మూత్రపిండాల పనితీరు. సిఆర్‌పి/ఈఎస్‌ఆర్ టెస్టులు నిర్వహించి వ్యాది నిర్ధారణ చేస్తారు. కొన్నిసార్లు అల్ట్రా సౌండ్ లేదా ఎంఆర్‌ఐ కూడా చేయవచ్చు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అని నిర్ధారణ అయితే వైద్యుల సూచన మేరకు నడుచుకోవడం ఉత్తమం. అనేక ఆర్థో సమస్యలతో పాటు అనేక విబాగాల సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలను శ్రీమారుతి హాస్పిటల్స్ అందుబాటులో ఉంచామన్నారు. అధునిక, విశాలమైన భవనంలో అత్యాధునిక, సాంకేతికపరమైన

వైద్య పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. అనుభవజ్ఞులైన వైద్యనిపుణుల ఆధ్వర్యంలో అంకితబావం గల నర్సులు, వైద్యసిబ్బందిచే అత్యాధునికమైన ఐసియును అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8270959697 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

### ప్రత్యేకతలు...

- -24 గంటలు ఎమర్జన్సీ సర్వీసులు.
- -కార్డియాలజీ.
- -న్యూరాలజీ విభాగం.
- -నెఫ్రాలజి విభాగం.
- -ఆర్థోపెడిక్స్ విబాగం.
- -జనరల్ సర్జరీ విబాగం.
- -ఊపిరితిత్తుల విబాగం (ఫల్మనాలజీ).
- -క్రిటికల్ కేర్.
- -గ్యాస్ట్రోఎంటరాలజీ.
- -జనరల్ మెడిసిన్.

# నాణ్యమైన వైద్య పరికరాలకు చిరునామా నవ్యస్, కావ్య సర్జికల్స్

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** ప్రజల ఆరోగ్యమే ప్రధానమని, ఆదాయం ఆ తర్వాతేనని ఈవన్నీ దృష్టిలో ఉంచుకుని నాణ్యమైప వైద్య పరికాలను ప్రజలకు అందిస్తూ, నాణ్యతకు చిరునామాగా మారామని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ నవ్యాస్ హీలింగ్ హ్యాండ్స్ హెల్త్ సర్వీసెస్, కావ్య సర్జికల్స్ సంస్థ అధినేత, స్విమ్స్ సీనియర్ అనస్థీషియా టెక్నాలజీ పి.విజయబాస్కర్ తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఐసిఐసిఐ బ్యాంకు పక్క సందులో ఉన్న ఆ సంస్థ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమనే సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని చెప్పారు విద్యార్ధి కావచ్చు, చిన్న ఉద్యోగికావచ్చు, ఏ వృత్తిలో ఉన్నా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకుకావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుండా ఏ వృత్తిలోనూ రాణించేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తఉ తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాని ఆకాంక్షించారు. గత 8 సంవత్సరాలుగా వైద్యుల సలహాలు, సూచనల మేరకు

స్విమ్స్ సీనియర్ అనస్థీషియా టెక్నాలజీ పి.విజయబాస్కర్

మా సంస్థ నుంచి ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను సరఫరా చేస్తున్నామన్నారు. యుఎస్‌ఏలో పని చేసి, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో పిజి పూర్తి చేసి, అక్కడ కొంత కాలం పని చేశానని, ఆ అనుభవంతో నవ్యాస్‌ను స్థాపించి, నాణ్యమైన పరికరాలను తక్కువ ధరలకు అందిస్తూ అందరి మన్నలను పొందామన్నారు. మా సంస్థలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, స్టెతస్కోప్‌లు, బిపి మీటర్లు, వీల్‌చైర్లు, వాకర్లు, షుగర్ పరీక్ష యంత్రాలు, ల్యాబ్‌లకు అవసరమైన వివిధ రకాల పరికరాలు, ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందిస్తున్నామన్నారు. యుఎస్‌ఏలో ఎంఎస్‌సి సైకాలజీ చేసిన పి.శ్రీవిద్య పర్యవేక్షణలో నర్సింగ్ సేవలను సైతం రోగులు వారి ఇళ్ల వద్దనే అందించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాణ్యమైన వైద్యపరికరాలు అందిస్తూ వినియోగదారుల మన్నలను చురుగొని ఇటీవలే కావ్య సర్జికల్స్‌ను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. స్థానిక తిలక్‌రోడ్డులోని ఆర్‌కె స్టూడియో దగ్గర నూతనంగా కావ్య సర్జికల్స్‌ను స్తాపించామని, ఇందులో నేటి పోటీ ప్రపంచానికి తగ్గ రీతిలో అత్యాదునిక, సరికొత్త సాంకేతికతతో కూడిన అన్ని రకాల వైద్య పరికరాలను లభ్యమవుతాయన్నారు. దీన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 850020615 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

# ఆర్థో సమస్యలను అశ్రద్ధ చేయొద్దు

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** ఆర్థో సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రముఖ కీళ్లు, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనను కలిసిన వృద్ధులలో కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయన్నారు. వంద సంవత్సరాలు పని చేయాడానికి డిజైన్ చేసిన మన కీళ్ల ప్రస్తుతం 50 సంవత్సరాలుకే అరిగిపోతున్నాయన్నారు. వయసుతో పాటు మార్పులు రావడం సహజమైనప్పటికి కీళ్లు ఊహించినదాని కంటే ఎక్కవగానే పాడవుతున్నాయన్నారు. ఒక్కప్పుడు బాగా వృధ్యాప్యం వచ్చాక కీళ్ల అరుగుదల వల్ల నడవలేక, కాళ్ల నొప్పులతో బాధపడేవారని దీనికి పెద్దగా చికిత్సలు కూడా చేయించుకునే వారు కాదని పేర్కొన్నారు. ఆస్టియో అర్థరైటిస్ వృద్దులకే పరిమితం కాదని, కీళ్ల ఆరోగ్యం క్షీణతపైనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. దేశంలో ప్రతి ముగ్గురులోనూ ఒకరు అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అస్టియా అర్థరైటిస్ రావడానికి ప్రధానంగా మారిపోయిన జీవనశైలే కారణమన్నారు. ఉదయాన్నే లేచిన దగ్గర నుంచి ఉరుకులు, పరుగులతో జీవనం సాగించడం, అధిక బరువు సమస్య ఒబిసిటి(స్థూలకాయం) వంటి సమస్యలు చుట్టుముట్టడం జరుగుతాయన్నారు. దీనికి తోడు కీళ్లు మోయలేనంతగా బరువు పెరగడం మరో కారణమని పేర్కొన్నారు. గతంలో కీళ్లకు గాయాలై ఉంటే తర్వాత దశలో ఈ వ్యాధి వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. ఆటలు శారీర ఆరోగ్యానికి అవసరమైనా ఒక స్థాయికి మించి ఆడడం వల్ల కీళ్లు అరిగిపోతాయన్నారు. ఆటగాళ్లకు నొప్పి ఎక్కువయ్యాక ఆటలను ఆపేస్తారని తర్వాత బరువు పెరిగిపోతున్నారు. నొప్పి తీవ్రరూపం దాల్చగానే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆస్టియో అర్థరైటిస్ సమస్య పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కవుగా వస్తుందన్నారు. తుంటి కంటే మోకాళ్లకు ఆస్టియో అర్థరైటిస్ సమస్యలు ఎక్కువుగా ఉంటుందన్నారు. అర్థరైటీస్ సమస్య ఎక్కువుగా వృద్ధాప్యంలో వస్తుందని చాలా మంది బావిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితిల్లో 45 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న వారిలో ఎక్కువగా ఈ సమస్య కనబడుతుందన్నారు. మరి కొందరు శరీరానికి ఏ మాత్రం శ్రమకలగకుండా జీవనశైలితో, అధిక బరువు సమస్య ద్వారా కీళ్ల నొప్పులకు దారి తీస్తుందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొంటే సమస్యను కొంత వరకు నివారించవచ్చున్నారు. క్యాలుష్యం తగ్గడం ద్వారా ఎముకల పటిష్టత కోల్పోతాయన్నారు. దీంతో గాయాలై త్వరగా మానకపోవడం, ఇతరత్ర సమస్యలు వస్తాయన్నారు. ఇలాంటి వారికి స్పైన్స్ సర్జరీ ద్వారా ఎముకల్లో పటిష్టతను పెంచేందుకు సిమెంట్‌ను పంపుతామన్నారు. తమ హస్పటల్‌లో జాయింట్ రీప్లేస్‌మెంట్ ఆధునిక పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో అమర్చుతామన్నారు. తప్పనిసరి పరిస్థితిలో పేషెంట్‌లోని వ్యాధి తీవ్రతను బట్టి మాత్రమే తమ హాస్పటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. వివరాలకు 8886686999, 8886685999 ఫోను నెంబర్లును సంప్రదించాలని కోరారు.

**ప్రత్యేకతలు...**

ఫ్రాక్చర్ క్లినిక్ (ఆర్థోపెటిక్ ట్రామెలాజి)
-విరిగిన ఎముకలకు సి-ఆర్మం సహాయంతో శస్త్ర చికిత్సలు
-అతకు ఎముకలకు రష్యన్, ఇటలీ పద్ధతి ద్వారా శస్త్ర చికిత్సలు.
-విరిగిన ఎముకలకు ఆపరేషన్ లేకుండా సరికొత్త కాస్టింగ్ మెటీరియల్, పంక్షనల్ బేసిస్ ద్వారా చికిత్సలు.
కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు(టోటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్)
-అరిగిన కీళ్లకు స్టేట్‌ఆఫ్‌ద ఆర్ట్ టెక్నాలజీ ద్వారా మోకాలు, తుంటి, భుజముల కీళ్ల మార్పిడితో శస్త్ర చికిత్సలు.

డాక్టరు పూర్ణచంద్రరావు

-యుక్తవయసులో అరిగిన కీళ్లకు బిహెచ్‌ఆర్ శస్త్ర చికిత్స వెన్నుముక శస్త్ర చికిత్సలు
-సయాటికా, డిస్క్ ప్రొలాప్స్‌లకు ఆపరేషన్ లేకుండా(ఫిజికల్ అండ్ ఎక్సైర్‌సైజ్ థెరఫీ), ఆపరేషన్ ద్వారా చికిత్స.
ఆర్థోస్కోపి
-కెమెరా సహాయంతో కీళ్ల సమస్యలను తెలుసుకొని శస్త్ర చికిత్సలు.
పిడియోట్రిక్ అర్థోఫెడిక్స్
-చిన్న పిల్లలో అంగవైకల్యమునకు (వంకర కాళ్ల పోలియో సిరిబ్రల్ పాలసి) శస్త్ర చికిత్స.
-లింబ్‌లెంగ్‌థీcంగ్ సర్జరీలు.
-హ్యాండ్ సర్జరీ.
-ఎక్స్‌రే(హైఫ్రీక్వెన్సీ 300ఎంఎ) సౌకర్యం.
-ఫిజియోథెరపి సౌకర్యం.
-క్లినికల్ ల్యాబ్ సౌకర్యం.
-ఫార్మసి, 24 గంటలు యాక్సిడెంట్ వంటి అత్యవసర కేసులను చూడబడును.
-అంబులెన్స్ సౌకర్యం కలదు.

# శశిగణేష్‌లో సరికొత్త స్కానింగ్ యంత్రాలు



**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్ పరికరాలతో శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో నాణ్యమైన స్కానింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టరు శశికళ తెలిపారు. గర్భిణులు తప్పని సరిగా స్కానింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సుపైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంధి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. మూత్రపిండం (కిడ్ని), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చున్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలన్నారు. మొదటి నెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లి రక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్‌లో థైరాయిడ్ గ్రంధికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్లు, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2223626 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## 'రాయలసీమ'లో నాణ్యమైన ఔషధాలు

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** ప్రజల ఆరోగ్యమే ప్రధానం దాన్ని దృష్టిలో ఉంచుకుని రాయలసీమ డ్రగ్స్ ఏజెన్సీలో నాణ్యమైన ఔషదాలు, వైద్య పరికరాలను అందిస్తున్నట్లు ఆ సంస్థ అధినేత జి.దామోదరం నాయుడు తెలిపారు. స్తానిక లీలామహాల్ సర్కిల్ సమీపంలోని అక్కారాంపలి రోడ్డు వద్ద ఎస్‌బిఐ బ్యాంకు పక్కనున్న రాయలసీమ డ్రగ్స్ ఏజెన్సీ వద్ద ఆయన "ప్రజాశక్తి"తో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని చెప్పారు.

రాయలసీమ డ్రగ్స్ ఏజెన్సీ అధినేత జి.దామోదరం నాయుడు

విద్యార్థి కావచ్చు, రాజకీయవేత్త కావచ్చు, వ్యాపారి కావచ్చు, చిన్న ఉద్యోగి కావచ్చు, ఏ వృత్తిలో ఉన్నా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుంటే ఏ వృత్తిలోనూ రాణించలేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ ఏజెన్సీ ద్వారా నాణ్యమైన మందులను సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వైద్యుల సలహాలు, సూచనల మేరకు నాణ్యమైన మందులను రాజీలేకుండా పంపిణీ చేస్తున్నామని వివరించారు. తమ సంస్థ ద్వారా అన్ని రకాల మందుల నుంచి ఆస్పత్రికి సంబంధించిన అన్ని వైద్య పరికరాలను సరఫరా చేస్తామన్నారు. చెన్నయ్, హైదరాబాదు, బెంగుళూరు వంటి మహానగరాల్లో లబ్యమయ్యే అన్ని రకాల వైద్యపరికరాలు, ఔషదాలను తిరుపతి తెప్పించి, అన్నిరకాల నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చామన్నారు. నిరుపేదలకు రాయితీలతో కూడిన మందులను అందిస్తున్నామని వెల్లడించారు. మెడికల్ షాపులు, మెడికల్ రెప్స్, తమను ఆదరిస్తున్న వినియోగదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. ఇటీవలే స్విమ్స్ సర్కిల్‌లో అతిపెద్ద స్పెషాలిటీ రిటైల్ మెడికల్‌స్టోర్ అయినా శ్రీసప్తగిరి మెడికల్ షాపును ప్రముఖ ఆర్థోవైద్య నిపుణులు డాక్టరు గుడారు జగదీష్ (మాజీ బర్డ్ డైకరెక్టర్) చేతులు మీదగా ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్ నెంబర్ 7997997115, 7997997118 లను సంప్రదించాలని కోరారు.

'ప్రభు ల్యాబ్'లో రోగ నిర్ధారణ

# ఖచ్చితత్వం..వేగవంతం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

మారుతున్న కాలానుగుణంగా ప్రజలు కోరుకునేది వేగం..ఖచ్చితత్వం. ఇవి దొరకని చోటుకు జనాలు వెళ్లరు.. దొరికే చోట బారులు తీరుతారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభు క్లినికల్ ల్యాబ్ ను తీర్చిదిద్దారు అధినేత ప్రత్తిపాటి మురళి నాయుడు. వేగం.. ఖచ్చితత్వంతో రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టణంలోనే అగ్రగామి ల్యాబ్‌గా ప్రభు ల్యాబ్ ను నిలబెట్టారు. 1993, జనవరి 8వ తేదీన పట్టణంలోని కొత్తపేటలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణారెడ్డి ఆసుపత్రి పక్కన నెలకొల్పబడిన ప్రభు ల్యాబ్ ఇంతింతై.. వటుడింతై అన్న చందాన దినదినాభివద్ధి చెందుతూ గత 32 ఏళ్లుగా ప్రజలు, డాక్టర్ల మన్ననలు పొందుతోంది.

**ల్యాబ్ ప్రత్యేకతలు:**

- ఈఎం-200 బయో కెమిస్ట్రీ పరికరం ద్వారా ఒకేసారి 50 మంది రోగుల రక్త నిర్ధారణ పరీక్షలు చేసే వెసులుబాటు ఉంది.
- అత్యాధునికమైన పరికరంతో థైరాయిడ్ ప్రొఫైల్ పరీక్షను కేవలం ఒక గుంటలోనే నిర్ధారించే వెసులుబాటు గలదు. సాధారణంగా థైరాయిడ్ నిర్ధారణ పరీక్షలు జరగాలంటే మూడు రోజుల సమయం పడుతుంది. అది కూడా చెన్నైలోనే నిర్ధారణ పరీక్షలు చేయాల్సి ఉంటుంది.
- ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆధునిక పరికరంతో ఐదు నిమిషాల్లోనే డెంటల్ ఓపిజి పరీక్షలు నిర్ధారిస్తారు.
- అతి తక్కువ ఖర్చుతో మాస్టర్ హెల్త్ చెకప్
- డిజిటల్ ఎక్సరే, డిజిటల్ ఈసీజీ అందుబాటులో ఉంది.

**వేగం, ఖచ్చితత్వం ముఖ్యం**
**పి మురళి నాయుడు, ప్రభు ల్యాబ్ అధినేత**

ప్రజలు, రోగులు, వైద్యుల అవసరాలకు అనుగుణంగా క్లినికల్ ల్యాబ్ ల ఆధునీకరణ జరగాలి. వ్యాధుల నిర్ధారణలో వేగం, ఖచ్చితత్వం ఉండాలి. ఆ దిశగా ప్రభు ల్యాబ్‌ను సిద్ధం చేశాం. గతంలో థైరాయిడ్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలంటే చెన్నైకు వెళ్లాల్సి వచ్చేది. మూడు రోజులైనా సమయం పట్టేది. అయితే దానికి చెక్ పెడుతూ ఒక గంటలోనే థైరాయిడ్ రోగ నిర్ధారణ చేస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

శ్రీ సప్తగిరి మెడికల్ స్టోర్స్
అతిపెద్ద స్పెషాలిటీ రిటైల్ మెడికల్ స్టోర్
అన్నిరకాల మందులు నాణ్యమైనవి, సరసమైన ధరలకు లభించును.
స్విమ్స్ హాస్పిటల్ ఎదురుగా, తిరుపతి. సెల్: 7997997115, 7997997118.
G. DAMODARA NAIDU
Cell: 93477 75477

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
RAYALASEEMA DRUG HOUSE
Critical Care, Cardiology, Gynecology Hormones available
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ....
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
G. DAMODARA NAIDU
Cell: 93477 75477
Off: 093951 45725 Mob: 093951 45735
Ph: 0877-2284024, 2999996
20-03-124/6/A, Akkarampalli Road, Near Leela Mahal,
TIRUPATI, A.P.,
email: rayalaseemadrughouse@gmail.com

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులకు మరియు సిబ్బందికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,
ఓజిలి మండలం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఈశ్వరి నర్సింగ్ హోం కొత్తపేట, శ్రీకాళహస్తి
జీవితాంతం వైద్య సేవలకే అంకితమవ్వాలన్న
మహోన్నత లక్ష్యంతో కఠోర దీక్షతో,
డాక్టర్ వృత్తిలో చేరి
వైద్య వృత్తితోనే
తరిస్తున్న డా|| వి. రమణారెడ్డి గారికి
"డాక్టర్స్ డే" శుభాకాంక్షలు
ఇట్లు
కుటుంబ సభ్యులు & సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
లక్ష్మి క్లినిక్
మొలలు, పగుళ్ళు, చీముగడ్డలు
వైద్యమునకు 100% గ్యారంటీ ఇవ్వబడును
ఆపరేషన్ లేకుండా ఆయుర్వేద పద్ధతిలో
చికిత్స చేయబడును
9951978851, 9182472063
Dr. K. Mandal
యస్.బి.ఐ.బ్యాంక్ ఎదురుగా, ట్రంక్ రోడ్డు, వరదయ్యపాళెం - 517541, తిరుపతి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక - ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్ యం. పద్మావతి
డాక్టర్ ఎస్. సుకేంద్ర
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - చిట్టమూరు

With Best Compliments from...
PRANU DENTAL HOSPITALS
New # 15-33, Karveti Nagaram Road, Puttur - 517 583, Chittoor District A.P
6-1- 42, Old Meternity Hospital Road, R.S. Garden (Near Bhavani Nagar Circle) Tirupati - 517501.
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr.V.Prasad, M.D.S
Prosthodontist - Regd.No. A-682,
Former Member- A.P. State Dental Council, Cell : 9393627932
Dr.(Mrs) B. Anuradha, B.D.S
Regd.No. A-892, Cell : 96523 88009
Dr. G. Pratheeth, M.D.S
Regd.No. A-136908, Cell : 90001 60981
EHS సౌకర్యం కలదు

రేవంత్ న్యూరో కేర్
10-13-555, శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదురుగా, 4వ లైను, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో.....
అత్యాధునిక న్యూరాలజీ సేవలు ఇప్పుడు తిరుపతిలో
For Appointments : 9912806086, 0877 2226086
డా|| ఎమ్. రేవంత్ రెడ్డి
MD- జనరల్ మెడిసిన్.,
MD- న్యూరాలజీ (జిప్‌మర్ - పాండిచ్చేరి)
మెదడు, వెన్నుపూస మరియు నరముల వైద్యనిపుణులు
డా|| ఎస్.సుధీర
M.B.B.S.,
జనరల్ ఫిజీషియన్
ప్రత్యేకతలు
పక్షవాతము
మూర్ఛవ్యాధి
మైగ్రేయిన్ తలనొప్పి
టెన్షన్ తలనొప్పి
అన్ని ఇతర రకముల తలనొప్పులు
నరములమరియు కండరముల బలహీనత
కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, మంటలు
చక్కెరవ్యాధి, సంబంధ నరాల జబ్బు
మెల, నడుము నరములు లాగుట మరియు నొప్పి
కళ్ళు తిరుగుట, స్పృహ కోల్పోవుట
మూతి వంకర పోవుట
మెదడు, వెన్నుపూస ఇన్ఫెక్షన్లు
చేతులు, కాళ్ళు వణుకుట
మతిమరుపు
నిద్ర సమస్యలు
మయస్తీనియా గ్రేవిస్
మల్టిపుల్ స్క్లిరోసిస్
మోటార్ న్యూరాన్ వ్యాధి
న్యూరో-ల్యాబ్ వైద్య పరీక్షలు
EEG
ENMG-NCS
EMG
VEP
SEP
BERA
RNS

# 'విష్ణుశ్రీ'లో అధునాతన వైద్యం

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

పేద రోగలకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టరు కె వెంకటముని తెలిపారు. స్థానిక లీలామహాల్– కరకంబాడి రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్‌లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతి తక్కువ కాలంలో ప్రజా మన్ననలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్రతతో గుండె పోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. గుండె పోటుని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని డాక్టరు వెంకటముని పేర్కొన్నారు. సాధారణ జబ్బులకు, మధుమేహ వ్యాధికి, గుండె జబ్బులకు తీసుకోవాల్సి జాగ్రత్తలు సలహాలు, సూచనలు వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు. మధుమేహ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమన్నారు. వ్యామాలు, వాకింగ్ తప్పనిసరిగా చేయాలని, ఆహార నియమాలను పాటిస్తూ, వైద్యుల సలహామేరకు మందులను వాడితే పూర్తిగా అదుపులో ఉంచవచ్చన్నారు.

డా॥ వెంకటముని
MBBS., MD., (General Medicine)
PGDC (Cardiology)
కన్సల్టెంట్ సీనియర్ ఫిజీషియన్ & కార్డియాలజిస్ట్

**గుండెపోటు లక్షణాలు..**

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి, బరువు ఉన్నట్లుగాని, మెలి పెట్టినట్లుగాని, నొప్పి ఉండవచ్చు. ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, కడుపుపై భాగంలో నొప్పి, లోపలవైపు నొప్పి, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండె పోటు కు దారి తీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగ నిపుణు లను సంప్రదించి, చికిత్స పొందాలి, తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం మొదలైనవి పాటించాలన్నారు.

**డయాబెటిక్, బిపి...**

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీని వల్ల డయాబెటిక్ (షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం మా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులకు నాణ్యమైన వైద్యం అదిస్తున్నామన్నారు. పల్లెల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 95028 55357 నెంబరును సంప్రదించాలని కోరారు.

**ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువుగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకువాలి, పండ్లు, పీచు ఉన్నవి ఎక్కువుగా తీసుకోవాలి.

**ప్రత్యేకతలు..**

ఐయోథీసియో మీటర్ (కాల్లలో స్పర్శను కనుగొనడానికి), పెరిఫెరల్ వాసువ్వకలర్ డాప్లర్ (కాళ్లలో రక్తప్రసరణను కనుగొనడానికి), నైకో కార్ట్ రీడర్, ఆటో ఆనలైజర్ (అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్, 12 లీడ్ 6 చానల్ట్, ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్), ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్రచికిత్సలు చేయబడును.

### చికిత్స అందించే విభాగాలు...

- –జనరల్ మెడిషన్ వైద్యసేవలు,
- –ఎమర్జెన్సీ మెడిసిన్.
- –క్రిటికల్ కేర్. డెంటల్.
- – గైనకాలజీ, ఆర్థోపెడిక్.
- –ఫిడియాట్రిక్, ఇఎన్‌టి.
- –ల్యాపరోస్కోపి సర్జరి, యురాలజీ.
- –న్యూరాలజి, క్లినికల్ కార్డియాలజీ.
- –జనరల్ సర్జరీ, న్యూరో సర్జరీ.
- –ప్లాస్టిక్ సర్జరీ, ఫల్మనాలజీ.
- –గ్యాస్ట్రో ఎంట్రాలజి, ఫిజియోథెరపీ, అనస్థీషియాలజి.


విష్ణుశ్రీ
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
స్పెషాలిటీస్
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- జనరల్ మెడిసిన్
- ఎమర్జెన్సీ మెడిసిన్
- క్రిటికల్ కేర్
- క్లినికల్ కార్డియాలజి
- గైనకాలజి
- జనరల్ సర్జరి
- ఆర్థోపిడిక్
- ఇ.ఎన్.టి.
- ల్యాపరోస్కోపి సర్జరి
- డెంటల్
- పీడియాట్రిక్
- గ్యాస్ట్రో ఎంటిరాలజి
- యురాలజి
- న్యూరాలజి

డా॥ వెంకటముని
MBBS.,MD., (General Medicine)
PGDC (Cardiology)
కన్సల్టెంట్ సీనియర్ ఫిజిషియన్
& కార్డియాలజిస్ట్
రిజిష్టర్ నెం. 45237, NABH

మద్దిమానుల దగ్గర, శ్రీరామ్ నగర్, కరకంబాడి రోడ్డు, యూనియన్ బ్యాంక్ ప్రక్కన, తిరుపతి, సెల్:95028 55357

## పాలిటెక్నిక్ కోర్సుల అడ్మిషన్ల కోసం వెబ్ ఆప్షన్ నమోదు ప్రారంభం

**ప్రజాశక్తి -సత్యవేడు:** సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలీసెట్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్‌కు సంబంధించి వెబ్ ఆప్షన్ నమోదు ప్రక్రియను సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం ప్రారంభించారు. తొలి రోజైనా సోమవారం నాడు ఒకటి నుంచి 50 వేల వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు వెబ్ ఆప్షన్ నమోదు చేయడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎంచుకున్న కేంద్రాలను ఫారంలో పూరించి ఇవ్వగా కళాశాల అధ్యాపకురాలు జోష్నా సంబంధిత వెబ్సైట్లో నమోదు చేశారు. ర్యాంకుల ఆధారంగా వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జూలై 5వ తేదీ వరకు నమోదు చేయనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు. జూలై ఆరవ తేదీన విద్యార్థులు మరోసారి ఆప్షన్లను మార్చుకునే అవకాశం ఉందన్నారు. జూలై 9 వ తేదీన పాలిటెక్నికల్ కళాశాల కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి సీట్లు కేటాయింపు తుది జాబితా వెలువడ నున్నట్లు పేర్కొన్నారు. జూలై 10వ తేదీ నుంచి 14వ తేదీ లోపు విద్యార్థులు వారికి కేటా యించిన కళాశాలలో అడ్మిషన్లు తీసు కోవాలన్నారు.


BMR SURGICAL & MEDICAL
BHIMESWARA ENTERPRISES

అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్స్‌కి, శ్రేయోభిలాషులకు, మరియు మా కస్టమర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

N. MOHAN KUMAR ( BOBBY )
Cell: 9393622226, 9866485919
mohankumarsiri@yahoo.com

# 7-1-16, New No. 7-21-S3-92, RN Mada Street,
Beside Kodanda Ramalayam Temple, Tirupati - 517 501
Ph: (0) 0877-2222237, E-mail: bhimeswaraenterprises@gmail.com

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
VEERENDHRA
SURGICAL & MEDICALS

అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్స్‌కి, శ్రేయోభిలాషులకు, మరియు మా కస్టమర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

N. Rajasekhar (Raja) B.Com

10-11-389E, Doddapuram Street, TIRUPATI - 517501,
Ph: (O) 0877-2225577, 2225578
Email: veerendhrasurgical@yahoo.com

# ఎస్‌వి డెంటల్ లో దంత సమస్యలకు పరిష్కారం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు ఎస్‌వి డెంటల్ ఆసుపత్రిలో అధునాతన వైద్యం అందుతోంది. తక్కువ ఖర్చుతోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుండటం పట్ల ప్రజలు హర్షిస్తున్నారు. ఆసుపత్రి అధినేత డాక్టర్ లక్ష్మీనారాయణ దంత సమస్యలకు అతితక్కువ ఖర్చుతో అధునాతన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ సేవలను సైతం అందుబాటులోకి తెచ్చారు.

**నోటి వల్ల వచ్చే రోగాలెన్నో..!**

నోటి వల్ల వచ్చే రోగాలు అనేకం ఉన్నా, వాటిన్నింటికీ పరిష్కారం చూపుతోంది ఎస్వీ దంత వైద్యశాల, స్థాపించిన అనతికాలంలోనే ప్రజాదరణ పొంది పట్టణంలోనే అగ్రగామిగా నిలిచింది. సిరామిక్ చికిత్సల్లో అగ్రగామి సిరామిక్ పళ్ళు కట్టడంలో ఎస్వీ డెంటల్ ఆసుపత్రికి మంచి పేరు ఉంది. తీవ్ర దంత సమస్యలతో వచ్చిన ఎంతోమందికి సిరామిక్ చికిత్స ద్వారా వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని, నోటిలో నవ్వును నింపారు. అంతేకాకుండా నోటి ఇన్ఫెక్షన్లు, నోటి పుండ్లు, చిగుళ్ళ వ్యాధులు, పంటి సమస్యలు, విరిగిన దవడ ఎముకలు, సిస్ట్లు, ఎత్తు పళ్ళు, దవడ వాపులు, లాలాజల గ్రంథుల వంటి అనేక సమస్యలకు మెరుగైన శస్త్ర చికిత్సలు అందజేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఏకైక ఆసుపత్రిగా ఎస్వీ దంతవైద్యశాల నిలిచింది. మెరుగైన వైద్యం, అత్యాధునికమైన ఇంప్లాంట్స్ లేజర్ టెక్నాలజీ, రేడియో విజియోగ్రఫీ, ప్రొటాప్వరింగ్, నానో హైబ్రిడ్ కాంపోసైటీస్, అల్ట్రా సోనిక్ స్కాలర్ చికిత్సల పరిష్కారం చూపడం వల్ల ఎస్వీ డెంటల్ ఆసుపత్రి ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపాంతరం చెందింది. 17 ఏళ్ల కిందట కొత్తపేటలో ప్రారంభమైన ఆసుపత్రి ప్రస్థానం నేడు సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా మారడం ఆనందంగా ఉందంటూ అధినేత డాక్టర్ లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి కొత్తపేట నుంచి బజారు వీధికి మారిందనీ, ఎమర్జెన్సీ కేసులను సైతం అన్ని వేళలా చూసే వెసులుబాటు ఉండటంతో ప్రజలు ఎస్వీదంత వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడాది పొడవునా ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ డాక్టర్ లక్ష్మీ నారాయణ ప్రజా వైద్యుడుగా కూడా పేరు తెచ్చుకున్నారు.

# వైద్యో నారాయణో హరి.!

- **నేడు జాతీయ వైద్యుల దినోత్సవం**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్**

వైద్యో నారాయణ హరి.. వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వారు పునర్జన్మనిస్తారు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌పై వారు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసి విపత్కర పరిస్థితుల్లో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా సేవలందించి లక్షలాది మందిని కాపాడారు అనేక మంది వైద్యులు.. కరోనా మహమ్మారి తర్వాత మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చిన వైద్యుల త్యాగాలు ఈ వేడుకకు ప్రత్యేకతను కల్పిస్తున్నాయి.

డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ వైద్యులు దినోత్సవం ప్రతి సంవత్సరం జులై 1వ తేదీన జరుపుకుంటారు. ఆయన ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1961లో ఆయనకు భారత రత్న లభించింది. భారత వైద్యరంగానికి మౌలిక నిర్మాణం వేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. దేశవ్యాప్తంగా డాక్టర్‌డేను పురస్కరించుకొని ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, సీనియర్ వైద్యులకు సన్మానాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాల ద్వారా వైద్యవృత్తిని గౌరవించుకుంటారు. వైద్యుడిగా ఉండటం ఓ పెద్ద బాధ్యత. ప్రతిరోజూ మనపై భరోసా పెట్టే ప్రతి రోగికి మంచి చేయాలన్న తపన ఉండాలి. నేటి వేగవంతమైన ప్రపంచంలో కూడా వైద్యులు ప్రజల నమ్మకానికి నిలయంగా నిలుస్తున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లోనూ, ఆరోగ్య సమస్యల సమయంలోనూ వైద్యులు అందించే మద్దతు అమూల్యమైనది.

చిత్తూరు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పిహెచ్‌సీలు, యుపిహెచ్‌సీలు 63 వరకు ఉన్నాయి. వీటిలో 124 మంది వైద్యులు ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చేవారికి వైద్య సేవలందిస్తున్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది 1,600 మంది వివిధ రకాల హోదాల్లో వైద్యసేవలు అందించడం జరుగుతోంది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న వైద్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోంది. ప్రస్తుతం జాతీయ ఆరోగ్య కార్యక్రమం క్రింద ప్రతి వ్యక్తి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని రికార్డు చేసి భవిష్యత్తులో వారికి వచ్చే వ్యాధులు ఇతర రకాల జబ్బులకు వైద్య అందించే దిశగా సర్వే నిర్వహిస్తున్నాం. 24 గంటలు పని చేస్తున్న పిహెచ్‌సీల ద్వారా ఆయా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోంది. ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరుగుతోంది. 2025 డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కలించడం, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది...

– డాక్టర్ సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

# వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం ప్రత్యేక అప్లికేషన్

## టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

**ప్రజాశక్తి- తిరుమల:** వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్ రూపొందించనున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సోమవారం వృత్తి నిపుణుల శ్రీవారి సేవపై జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ ద్వారా టీటీడీలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.సాంకేతిక విభాగాల్లో కూడా సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించుకొని చెప్పారు. ప్రతి విభాగంలో అవసరానికి అనుగుణంగా శ్రీవారి సేవ ద్వారా వృత్తి నైపుణ్య సేవకుల సేవలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. త్వరలోనే దీనిపై నిర్దిష్ట విధానాన్ని రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్, సీఈ సత్య నారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, సీఎంఒ నర్మదా, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర,డీఈవో వెంకట సునీల్, డైరెక్టర్ ఎస్ వి గోశాల శ్రీనివాసులు, హెచ్‌డిపిపి కార్యదర్శి రామ్ రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ....
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులకు మరియు సిబ్బందికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, చిల్లకూరు మండలం.

## మెగా మెడికల్స్‌లో

# మన్నికైన ఔషధాలు

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

మెగా మెడికల్స్‌లో నాణ్యత, మన్నికతో కూడిన ఔషధాలను అందిస్తున్నామని మెగా మెడికల్స్ అండ్ సర్జికల్స్ అధినేతలు మహేశ్వర గుప్తా, ఎల్.సురేష్ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని కోమలి కూడలీ సమీపంలో సాగర్‌హోండా ఎదురుగా ఉన్న మెగా మెడికల్స్‌లో వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఔషధాల విక్రయాల్లో మంచి అనుభవం గడించి, తిరుపతి వాసులకు స్వచ్ఛమైన ఔషధాలు, వైద్య పరికరాలు అందించాలనే ఉద్దేశంతో ఏడాది క్రితం తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా, వివి మహల్ రోడ్డులో మెగా మెడికల్స్ స్థాపించామన్నారు. తమ షోరూం ప్రారంభించిన ఏడాది కాలంలోనే వినియోగదారుల మన్నలను పొంది, లక్ష మంది వరకు మెంబర్‌షిప్ కార్డులను సైతం పొందారన్నారు. ప్రజలకు, వినియోగదారులకు మరింత సేవలు అందించాలనే ఉద్దేశంతో తాజాగా ఇటీవలే తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డులో మెగా మెడికల్స్ రెండోవ బ్రాంచిని ప్రారంభించామన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందిరకి వర్తిస్తుందన్నారు. విద్యార్థి కావచ్చు, రాజకీయవేత్త కావచ్చు, వ్యాపారి కావచ్చు, చిన్న ఉద్యోగి కావచ్చు ఏ వృత్తిలో ఉన్న సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుంటే ఏ వృత్తిలోనూ రాణించలేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలు ఉన్నా ఆలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదిం చాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యకరమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వైద్యులు సలహాలు, సూచనలు మేరకు నాణ్యమైన మందు లను రాజీలేకుండా పంపిణీ చేస్తున్నామని వివరిం చారు. తమ సంస్థ ద్వారా అనేక రకాల మందు లు, అన్ని బ్రాండ్ల ఔషధాలు, ఆసుపత్రులకు సంబంధించిన అన్ని వైద్య పరికరాలు, సర్జికల్స్ వస్తువులు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని రకాల నాణ్యమైన మందులను అందుబాటు లోకి తెచ్చా మన్నారు. నిరుపేదలకు రాయితీలతో కూడిన మందులను అందిస్తున్నామని వెల్లడించారు. ఉచిత డోర్ డెలివరీ సౌకర్యం కల్పించామని, నగరంలో 5 కిలోమీటర్ల వరకు వినియోగ దారులు ఈ సౌలభ్యాన్ని పొందచ్చ న్నారు. 24 గంటల పాటు 365 రోజులు మా సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు 8142222949, 8142222905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# 'శుభోదయం'లో కీళ్లవ్యాధికి అత్యాధునిక వైద్యం

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

తిరుపతి ప్రజలకు కీళ్లవ్యాధి వైద్యం అతి తక్కువ ధరలో శుభోదయ హాస్పిటల్ అందుబాటులో ఉంచిందని, కీళ్లవ్యాధికి ఇక్కడ నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నామని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు పి దామోదరం తెలిపారు. స్థానిక తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో కెనెడా నగర్‌లోని 7 పిల్లర్ వద్దనున్న ఆ ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రుమటాలజీ అనేది కీళ్ల వాతం, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఎముకలు, జాయింట్, కండరాలు సంబంధించిన జబ్బులకు వైద్యం అందించే ఆధునిక శాస్త్రం. ఇది శరీరంలోని వివిధ కీళ్లు, అవయవాలను ప్రభావితం చేసే రోగనిరోధక వ్యవస్థకు ప్రత్యేక వైద్యం అందిస్తారు. ఈ బహుళ వ్యవస్థ వ్యాధులు సాధారణంగా దీర్ఘకాలికంగా ఉంటాయి. ఈ స్పెషాలిటీలో ఇమ్యునాలజీ ఒక భాగం. రుమటాలజీ వివిధ ఎముక వ్యాధులు (బోలు ఎముకల వ్యాధి, ఆస్టియోమలాసియా, మొదలైనవి), వివిధ కండరాల వ్యాధులు (ఫైబ్రోమైయాల్జియా, మయోసిటిస్, మయోపతి), ఇతర మదు కణజాల రుమాటిజం-సంబంధిత నొప్పులకు వైద్యం అందిస్తామన్నారు. రుమటాలజీ 100 కంటే ఎక్కువ విభిన్న సంక్లిష్ట వ్యాధులను కవర్ చేస్తుంది, ఇందులో అనేక రకాల ఆర్థరైటిస్తో పాటు రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, యాంకైలోజింగ్ స్పాండిలైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్, స్జగ్రెన్స్ సింద్రోమ్, స్క్లేరోడెర్మా, మయోసిటిస్, ఫైబ్రోమైయాల్జియా, కార్టిలేజ్ వ్యాధులు , సిపిపిడి ఆర్థరైట్స్, సూడో గౌట్, జువెనైల్ ఆర్థరైటిస్ ( చిన్న పిల్లలో కీళ్ల వాతాలు), ఆస్టియోపొరోసిస్, ఆస్టియో ఆర్థరైటిస్, ఆప్లసింద్రోమ్, హీనోచ్ స్చన్లీన్ పరపుర, వెజెనెర్స్ గ్రానులో మాటోసిస్, సార్కోఇడోసిస్, తాకాయసు ఆర్టేరిటిస్, జైంట్‌సెల్ ఆర్థరైటిస్, పోలీమియాల్జియా రుమాటికా, ఆటోఇమ్మునే ఎయె దిసీజ్స్ (యూవీఐటీస్, స్క్లేరిటిస్, రెటినాల్ వాస్క్యూలిటీస్), ఆటోఇమ్మునే హెపటైటిస్, బెహెస్ట్ డిసీస్, చర్మం లోని అల్సర్లు. ఆటోఇమ్మునే స్కిన్ డిసీస్, రెలాపిసింగ్ పోలీఖోండ్రిటిక్ చెవి వ్యాధులు, చికున్గున్యా ఆర్థరైటిస్, టీబీ ఆర్థరైటిస్, స్పెటిక్ ఆర్థరైటిస్, రెయాక్టివ్ ఆర్థరైటిస్, రక రకాల ఇమ్యూన్ వ్యాధులు వంటివి అనేకం ఉన్నాయన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది కీళ్ల దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధి ఉత్పాదక వయస్సులో ఉన్న యువతీ, పురుషులలో కనిపిస్తుంది. వయసు పెరిగే కొద్దీ లింగ భేదాలు ఉండవు, వయసు పెరిగే కొద్ది వ్యాధి వచ్చే అవకాశం పెరుగుతుంది. ఇది సాధారణంగా ఉదయాన్నే వివిధ కీళ్ల నొప్పులు, దఢత్వంతో ఉంటుంది, సాధారణంగా చేతి కీళ్ల, పాదాలు నొప్పులు. ఒకసారి ఇవి మెడ నొప్పి, మోకాలు, భుజాలు నొప్పిగా కూడా కనిపిస్తాయి. అద్భుతమైన మందులు అందుబాటులో ఉన్నపటికీ తాత్కాలిక విపరీతమైన నొప్పి మందులతో కాలం గడుపుతారు. ఈ లోగా వ్యాధి బలపడి మోకాలి మార్పిడి చికిత్స చేయవలసిని అవసరం ఏర్పడుతుందని తెలిపారు. అవి పూర్తిగా మంచం పట్టే పరిస్థితి ఉంటుందన్నారు. వ్యాధిని అర్థం చేసుకోవడం, తొలి దశ వైద్యం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇది రోగుల చేతుల్లో ఉందని తొందరగా రుమాటోలోజిస్టును సంప్రదించాలని, ఆలస్యం చేయకుడదని తెలిపారు. ఇవి బాగా ముదిరినప్పుడు కీలు ఎలగైత్యే అరిగిపోతాయో అలాగే ఊపిరితిత్తులు మార్పిడి చికిత్స చేసుకొనే అవసరం కూడా ఉత్పన్నమవుతాయి, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి గ్రస్తులు స్ట్రోక్స్, గుండెపోటుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు.

### లూపస్ వ్యాధులు

లూపస్ వ్యాధులను సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ (ఎస్‌ఎల్‌ఇ) అని కూడా పిలుస్తారు. ఇది రోగనిరోధక వ్యవస్థ అతిగా స్పందించి అనేక అవయవాలు మీద ప్రభావం చూపే మొండి దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధి ప్రసవించే వయస్సులో ఉన్న యువతులను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి శరీర, కీళ్ల నొప్పులు, వివిధ రకాల చర్మ దద్దుర్లు కలిగి ఉంటుంది. శరీరంలోని దాదాపు ప్రతి అవయవం మీద ప్రభావం కలిగించే స్థాయిలో ఉంటాయి. ముఖ్యంగా మూత్రపిండాలు. కారణం లేని జ్వరాలుగా తొలి దశలో కనిపించవచ్చు. ఒకసారి జ్వరంతో శరీరం మీద విపరీతైనా దాడి చేయగలవు. కొంత మందిలో రక్తం గడ్డ కట్టే ప్లేట్‌లేట్ కణాలు తగ్గుదల ఉంటుంది.

### స్క్లేరోడోర్మా..

స్క్లేరోడెర్మా అనే ఆటో ఇమ్మునే వ్యాధి వల్ల చర్మం బిగుసుకొని పోవడం గమనిస్తాం. చర్మం బిగుసుకుపోవడం వల్ల వేళ్లు ముడుచుకుంటాయి. వేలి కదలిక పరిధి తగ్గుతుంది. చర్మం కింద కొవ్వు కరిగిపోవడం, చర్మంలోని సూక్ష్మగ్రంధులు క్రమంగా అంతరించి పోవడం, చర్మం పొడిపారిపోవడం గమనించొచ్చు. చేయి, కాలు వేళ్లలో రక్త ప్రసవం తగ్గడం వల్ల చల్లగా, నీలం నుండి తెలుపు రంగులోకి మారుతాయి. తిరిగి వేడెక్కినప్పుడు ప్రకాశవంతమైన ఎరుపు రంగులోకి మారుతాయి. వ్యాధి తొలి లక్షణాలు చేతి వాపు, వేళ్ల సాసేజ్‌లాగ రాయడం (ఉబ్బిన వేళ్లు). ఇలా వాపు కనిపించినప్పుడు తొందరగా రుమాటాలజిస్ట్ ను సంప్రదించాలి.



**ఆస్పత్రి అధినేత డాక్టరు పి దామోదరం**

"స్పాండిలో ఆర్థరైటిస్" (ఎస్‌పిఎ) అనేది వెన్నెముక, సాక్రోలియాక్ జాయింట్ లో వాతం కలిగే ఒక విధమైన ఆర్థరైటిస్. లూపస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్జోగ్రెన్స్ సింద్రోమ్, మయోసిటిస్ వంటి వివిధ ఆటోఇమ్యూన్ వ్యాధులు కలసి ఒకే పేషెంట్ లో సోకినప్పుడు ఎంసిటిడి అనే వ్యాధి కావచ్చు. వారి రక్తంలో పాజిటివ్ యూ1ఆర్ఎన్పీ యాంటీబాడీస్ ఉంటాయి. రక్తంలో చక్కెర ఎక్కువై డయాబెటిస్‌కు దారితీసినట్లే, గౌటీ ఆర్థరైటిస్ శరీరంలోని వివిధ భాగాలలో, ముఖ్యంగా కీళ్ళలో యూరిక్ ఆమ్లం దీర్ఘకాలికంగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. రుమాటాలజీ వైద్యం ఎనో రకాలు ఉన్నాయి, వ్యాధి నిరోధక వ్యవస్థలలో ఎనో మండల వ్యవస్థలను తాకే మందులు అందుబాటులో ఉన్నాయి. ఒక ఒక మండల వ్యవస్థకు ఒకో రకం వైద్యం ఉన్నాయి. వీటిని డీమార్డ్స్ అని కూడా పిలుస్తారు. వ్యాధిని సవరించే యాంటీ రుమాటిక్ డ్రగ్స్ (డిఎంఎఆర్డి) జబ్బు దిశా మార్చగలవు. గతి తప్పిన వ్యాధి నిరోధక వ్యవస్థను గాడిలో పెట్టగలవు. వ్యాధి తొలి దశలో ఇవి అద్భుతమైన ఫలితాలు ఇస్తాయన్నారు. చికిత్సల్లో బాగంగా వ్యాధి తీవ్రత ఉన్న జాయింట్స్‌లో ఉపశమనం కోసం, ఒక ఒక రకమైన ఫీజియోథెరపీ వ్యాయామాలు ఇవడ్డం జరుగుతుంది. వ్యాయామాలతో పాటు ఆహార సలహా ముఖ్యమైంది, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారు ఇతర దీర్ఘ కాలిక జబ్బులు రాకుండా చూసుకోవాలి.

ఆలోచన శైలి లో కూడా మార్పు ఉండాలి. తేలిక స్వభావం కలిగి ఉండాలి, వ్యాధి, వైద్యం మీద ప్రతేయక శ్రద్ధ కలిగి ఉండాలి. మందులు, మంచి ఆహార అలవాట్లు, క్రమం తప్పక వ్యాయామం దీర్ఘ కాలికంగా మంచి ఉపశమనం ఇస్తుందని సూచించారు. మా ఆసుపత్రిలో నాణ్యమైన రుమటాలజీ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 7702322499 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## చంద్రగిరిని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతా

క్రీడా వికాస్ కేంద్రం పనులు ప్రారంభ పూజలో ఎమ్మెల్యే నాని

**ప్రజాశక్తి - రామచంద్రపురం( చంద్రగిరి)** రాష్ట్రంలోని విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం చంద్రగిరి బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న క్రీడా వికాస్ కేంద్రం పనులు పరిశీలించి పునః ప్రారంభానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, క్రీడాభివృద్ధి సంస్థ సభ్యులు రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం క్రీడాభివృద్ధిని విస్మరించి, క్రీడాకారులను క్రీడలకు దూరం చేసిందని విమర్శించారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ ఛైర్మన్(శ్యాప్) రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధిని సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు సహకారంతో పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. చంద్రగిరిలో కోటి 53 లక్షల రూపాయలతో క్రీడా వికాస్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి క్రీడలను ప్రోత్సహిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకుని, దాచుకున్నారని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్ గౌస్ బాషా, మండల టిడిపి అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కన్నయ్య నాయుడు, వెంకట ముని, జగదీష్ రాయల్ క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విజేత మెడికల్స్‌లో

## నాణ్యమైన కాన్సంట్రేటర్లు లభ్యం

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ లెవల్స్ తగ్గిపోయే బాధితులకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు అత్యంత అవసరమని, అలాంటి వారికి నాణ్యమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు విజేత మెడికల్స్‌లో లభ్యమవుతాయని ఆ సంస్థ అధినేత హేమాద్రి రెడ్డి తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లిలోని శాంతినగర్‌లో ఉన్న విజేత మెడికల్ సిస్టమ్స్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మెడికల్ కాన్సంట్రేటర్లు కావాలనుకుంటున్న వారు ఈ అంశాలను తప్పకుండా గమనించాలన్నారు. బరువు తక్కువగా ఉండదనో, అందంగా ఉండదనో భ్రమలకు లోను కావద్దు. మెడికల్ ఎక్విప్‌మెంట్ విక్రయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న డీలర్‌ను ఎంచుకోవాలన్నారు. సాధారణ మెడికల్ షాపు సర్జికల్ షాపు కాదు, కనీసం ఐదు సంవత్సరాలుగా మార్కెట్‌లో బాగా చెలామణిలో ఉన్న ఫిలిప్స్, దేవి

బ్లిలప్స్, ఇన్నాకక్, ఈనాన్స్, బాంబావే బ్రాండ్‌నే ఎంచుకోవాలన్నారు. కాన్సం ట్రేటరుల కనీసం 15 కేజీల బరువు ఉండాలి. ఓ2 స్వచ్ఛత 90 శాతం ఉందని నిర్ధారించుకోవాలన్నారు. నిపుణులు సూచనలు, సలహాల మేరకు నాణ్యమైన ఆధునికమైన కాన్సంట్రేర్లును మా సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు సిపిఏపిఎస్, బిపాప్స్, ఎక్స్‌రే మిషన్స్, ఇతరాత్ర వైద్య పరికరాలు తమ వద్ద లభ్యమవుతాయన్నారు. వివరాలకు 9885424111 నెంబరును సంప్రదించాలని కోరారు.




## లలితా శివజ్యోతికి డాక్టరేట్

**ప్రజాశక్తి - క్యాంపస్ :**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ పరిశోధక విద్యార్థిని లలితా శివజ్యోతి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు పరీక్షల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఆచార్య ద్వారా లక్ష్మి మార్గదర్శకత్వంలో "క్రిటికల్ స్టడీ ఆఫ్ ద కాంపోజిషన్ ఆఫ్ శ్రీ యోగి నారేయణ స్వామి గారు " అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకుగాను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వారు డాక్టరేటును ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

### టైలరింగ్ శిక్షణ

**ప్రజాశక్తి - రామచంద్రపురం :**మండలంలోని సి రామాపురం గ్రామంలో మహిళలకు రాస్ - జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతి వృత్తులు నేర్చుకోవాలని జన శిక్షణ్ సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాస్ కోఆర్డినేటర్ రామాంజనేయులు, జనసిక్షణ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ బి సుధాకర్ రెడ్డి, టైలరింగ్ టీచర్ సుమతి,మహిళలు పాల్గొన్నారు.

# 'దుర్గాప్రసాద్' డెంటల్‌లో దంత సమస్యలకు అధునాతన వైద్యం

దంతవైద్యులు డాక్టరు కెహెచ్.దుర్గాప్రసాద్ బాబు

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** దుర్గా ప్రసాద్ డెంటల్ హాస్పిటల్‌లో దంత సమస్యలకు అధునూతన వైద్యం అందిస్తున్నట్లు ప్రముఖ దంతవైద్యులు డాక్టరు కెహెచ్.దుర్గాప్రసాద్ బాబు తెలిపారు. స్థానిక తిరుమల బైపాస్‌రోడ్డులోని లీలామహాల్ సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రి ప్రాంగణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందన్న సామెత చందాన నోరు ఆరోగ్యం ఉంటేనే మానవ శరీరం ఆరోగ్యంగా ఉంటుందనేది అక్షర సత్యం అన్నారు. నోటి వల్ల వచ్చే రోగాలు ఎన్నో వాటన్నిటికి పరిష్కారం చూపుతుందని దుర్గాప్రసాద్ డెంటల్ హాస్పిటల్ అని తెలిపారు. సిరామిక్ పళ్లు కట్టడంలో ఆసుపత్రికి మంచి పేరు ఉంది. అంతే కాకుండా నోటి ఇన్‌ఫెక్షన్లు, నోటి పుండ్లు, చిగుళ్ల వ్యాధులు, పంటి సమస్యలు, విరిగిన దవడ ఎముకలు, సిస్ట్స్, ఎత్తు పళ్లు, దవడ వాపులు, లాలాజల గ్రంథుల వంటి అనేక సమస్యలకు మెరుగైన శస్త్ర చికిత్సలు అందిస్తూ, అందరి మన్నలను పొందుతున్నామన్నారు. దుర్గా ప్రసాద్ డెంటల్ ఆసుపత్రిలో మెరుగైన, అత్యాధునికమైన వైద్యం, ఇంప్లాంట్స్ లేజర్ టెక్నాలజీ, రేడియో విజియోగ్రఫీ, ప్రొటాప్వరింగ్, నానో హైబ్రిడ్ కాంపోసైటిస్, అల్ట్రా సోనిక్ స్కాలర్ వ్యవస్థల ద్వారా దంత సమస్యలకు అదునాతన చికిత్సలు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 0877 2280060 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## బి.ఎ. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఇటీవల షార్ట్ టర్మ్ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ సోమవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ బిఏ విద్యార్థులు రొటీన్‌కి భిన్నంగా ఫైన్ ఆర్ట్స్‌లో ఇంటర్న్‌షిప్ చేయడం తద్వారా చిత్రలేఖనంలో మెలకువలు తెలుసుకోవడం, వారి సబ్జెక్టులో వివిధ అంశాలను బొమ్మల రూపంలో వ్యక్తపరచడం ఒక కళాత్మక ప్రతిభను పెంపొందించుకోవడం జరిగిందన్నారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ గోవింద సురేంద్ర మాట్లాడుతూ చిత్రం లేఖనంలో ఆసక్తి కనబరిచిన విద్యార్థులు చారిత్రక అంశాల విశ్లేషణలో ప్రతిభ చూపుతారని, ఈ అవకాశం కల్పించిన సప్తవర్ణ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టరు వై. శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ బి. పీర్ కుమార్, డాక్టర్ కోటేశ్వరరావు, కిరణ్మయి, డాక్టర్ శైలజ, డాక్టర్ ఝాన్సీ వాణి, కృపా కరుణ వాణి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాదానం గొప్పది

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్** :దానాలన్నింటిలోనూ విద్యాదానం గొప్పదని, పవిత్రమైన విద్యారంగంలో అధ్యాపకులుగా 33 సంవత్సరాలు పని చేసి, నేడు పదవి విరమణ చేసిన వీరయ్య ధన్యజీవి అని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఫిజిక్స్ శాఖ అధ్యక్షులుగా, వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వీరయ్య సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజు నాయుడు, నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వేణుగోపాల్, కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి, రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎంఈఓ -1 గా రవీంద్ర బాబు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు మండల విద్య వనరుల కేంద్రంలో గూడూరు ఎం. ఈ.ఓ -1 గా రవీంద్ర బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పెళ్లకూరు ప్రభుత్వ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# దంతక్షయ నివారణకు చిరునామా 'ప్రణు' హాస్పిటల్

**ప్రజాశక్తి-తిరుపతి సిటి :** సరికొత్త సాంకేతిక పరికరాలతో నాణ్యమైన వైద్యం అందిస్తూ దంతక్షయ నివారణకు 'ప్రణు' డెంటల్ హాస్పిటల్ చిరునామాగా నిలిచిందని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు ప్రసాద్, డాక్టరు ప్రతీత్ తెలిపారు. స్థానిక ఓల్డ్ మెటర్నటీ ఆసుపత్రి రోడ్డులోని ప్రణు దంత వైద్యశాలలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మనిషి సహజ సిద్ధమైన పళ్లను పదిలంగా చూసుకోవడానికి నేడు కొన్ని పద్ధతులను తప్పక పాటించాలన్నారు. నేడు పళ్ల అమరికలో నూతన టెక్నాలజీతో శాశ్వత అమరికలు చేయొచ్చన్నారు. కృత్రిమ దంతాలు అమరిక ఈనాటిది కాదనీ, ద్వాపర యుగంలోనూ, మహాభారత సమయంలో శ్రీకృష్ణుడికి కర్ణుడు బంగారు పన్ను చేయించారని పురాణాలు చెబుతున్నాయన్నారు. క్లిప్‌ల స్థానంలో నేడు అనేక మార్పులు సంతరించుకుంటూ పింగాణి పళ్లను అమర్చే స్థాయికి ఎదిగామన్నారు.

### సిబిసిటి విధానం ద్వారా..

డాక్టరు ప్రసాద్

సిబిసిటి విధానం ద్వారా రోగి దవడ ఎముకలు నిర్మాణాన్ని ఎక్స్‌రే తీసి పూర్తిస్థాయిలో అంచనా వేసుకుని, తదనుగుణంగా ఇమ్‌ప్లాంట్‌ను అమర్చుతున్నామన్నారు. అమర్చిన ఇమ్‌ప్లాంట్‌పైన కృత్రిమ దంతాల ఏర్పాటుకు కాడ్ క్యామ విధానం, 3డి ప్రింటింగ్, 3డి మిల్లింగ్ లేజర్ విధానాల ద్వారా లోపాలు లేని దంతాలను తయారు చేస్తున్నామ న్నారు. దంత వైద్యంలో రూట్ కెనాల్ ట్రిట్‌మెంట్ విధానంలో ఉపయోగించే పరికరాల్లో గొప్ప మార్పులు సంతరించుకున్నాయని తెలిపారు. ఎత్తు పళ్లను సరిచేయడంలో నోటిలో క్లిప్‌ల అవసరం లేకుండా క్లీన్ డ్రైజర్స్ విధానం ద్వారా రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చికిత్సను చేసి, పళ్ల వరుసను సరిచేస్తున్నామన్నారు.

### డెఫ్లోరిన్ పద్ధతి ద్వారా..

డాక్టరు ప్రతీత్

పళ్ల పరుసపై గారలు కడుతాయి. ముఖ్యంగా నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండే అనంతపురం, నల్గొండ వంటి ప్రాంతాల్లో ప్రజలు ఈ సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం డెఫ్లోరిన్ పద్ధతి ద్వారా నివారించవచ్చన్నారు. తమ ప్రణు దంత వైద్యశాలలో అనేక దంత సమస్యలు పరిష్కారం దొరుకుతుందన్నారు. సరికొత్త సాంకేతిక పరికరా లతో, అత్యాధునిక వైద్య పద్ధతిలో నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. అతి తక్కువ ఫీజులతో, అందరికి అందుబాటులో దంత వైద్యం లభిస్తుందన్నారు. వివరాలకు 9000160981 ఫోన్ నెంబరను సంప్రదించాలని కోరారు.

# గర్భిణులకు స్కానింగ్ తప్పని సరి : డాక్టర్ వి.రమశ్రీ

**ప్రజాశక్తి-తిరుపతి సిటి:** గర్భిణులు తప్పని సరిగా స్కానింగ్ చేసుకోవాలని ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ వి.రమశ్రీ పేర్కొన్నారు. స్థానిక రాములవారి తేరువీధి భజనమందిరం సమీపంలోని శ్రీపాద స్కాన్ సెంటర్‌లో ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ.. స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సుపైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంధి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. మూత్ర పిండం (కిడ్ని), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చన్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలన్నారు. మొదటి నెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లి రక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు శ్రీపాద స్కాన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్‌లో థైరాయిడ్ గ్రంధికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్లు, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు.

నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2222943 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# 'వెంకటరమణ'లో మీ గుండె పదిలం

డాక్టర్ సి.వెంకటరమణ

డాక్టర్ నిరుపమ

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** గుండె జబ్బులకు 'వెంకట రమణ హార్ట్ అండ్ గైనకాలజీ' సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాదునిక వైద్య సౌకర్యాలు అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి అధినేతలు డాక్టరు సి.వెంకటరమణ, డాక్టరు నిరుపమా తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని వారి ఆసుపత్రి ఆవరణంలో 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ గుండె మానవ శరీరంలోనిన అన్ని అవయవాలకు రక్తం సరఫరా చేస్తుందన్నారు. కణాలన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్, ఇతర పోషకాలను అందిస్తుందని తెలిపారు. విరామం లేకుండా తన సేవలను గుండె అందిస్తుందన్నారు. ఈ క్రమంలో గుండె పలుమార్లు తీవ్ర ఒత్తిడికి గురవుతుందన్నారు. గుండె కవటాలు, గుండెలోని కరెంటు వ్యవస్థ, పెరికార్నియం (గుండెపై ఉండే పొర), కరోనరీ రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్త నాళాలు) వంటి వాటిలో ఇబ్బందులు ఉంటాయ న్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్నే గుండెపోటుగా చెబుతారు. గుండెకు సంపూర్ణ వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలతోఆర్యోగంగా ఉండొచ్చన్నారు.

### గుండెజబ్బులపై అశ్రద్ద వద్దు

గుండె జబ్బులపై ప్రజలు అశ్రద్ధచేయవద్దు. చాలా మంది తమకు గుండె నొప్పి లక్షణాలు ఉన్నా.. వాటిని పెద్దగా పట్టించుకోరని, సమీపంలోని చిన్న చితకా ఆసుపత్రులకు వెళ్లి, గ్యాస్ట్రిక్ సమస్యకు సంబంధింన చికిత్స తీసుకుని అశ్రద్ధ చేస్తుంటారు. సుమారు 8 నుంచి 12 గంటలపైగా నొప్పిని అనుభవించిన తర్వాత సంబందిత గుండె వైద్యులను సంప్రదిస్తారు. ఇది సరైనది కాదు. గుండె నొప్పి వచ్చిన 6 గంటల తర్వాత గుండెకు సంబంధించిన సుమారు 90శాతం బాగంగా డ్యామేజీ అవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని గుండె జబ్బులపై అశ్రద్ధ చేయకుండా వెంటనే సంబంధిత నిపుణులను సంప్రదిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

### గుండెపోటు లక్షణాలు..

చాతి మద్య బాగంలో అసౌకర్యంతో కూడిన ఒత్తిడి, బరువుగా ఉన్నట్లు, మెలిపెట్టినట్లు నొప్పి ఉండవచ్చు. ఇది కొన్ని నిమిషాలు పాటు ఉంటుంది. వీపునొప్పి, కడుపుపై బాగంలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు వస్తాయన్నారు. తలలో చెమటలు పట్టడం వంటి లక్షణాలు గుండె పోటుకు దారితీస్తాయి. ఈ లక్షణాలున్న వారు వెంటనే దగ్గరలోని కార్డియాక్ హాస్పిటల్‌లో చూపించు కోవలన్నారు. రక్తంలో కొలస్ట్రాల్ శాతాన్ని తగ్గించుకోవడం, ఉదయం, సాయంత్రం నడక చేయాలన్నారు.

### ప్రైమరీ యాంజియోప్లాస్టీ ప్రోసీజర్ ద్వారా..

గుండె సంబంధిత వైద్యం అందించ డంలో గత 25 సంవత్సరాలు అను భవం కలిన ఇంటర్నేషనల్ కార్డియాలజీస్టు డాక్టరు వెంకటరమణ వేలాది మందికి యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్‌ట్రైస్, వాల్వ్‌లో ప్లాస్‌ట్రైస్ వంటి వైద్య పద్ధతుల ద్వారా చాలా మంది రోగుల ప్రాణాలను కాపాడారు. ప్రైమరీ యాంజియో ప్లాసీ అనేది గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు పోకుండా అనుసరించే నూతన విదానం. ఇది వెంటకరమణ హార్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఉంది. 6 గంటలోపు గుండెపోటుకు గురైన వ్యక్తికి 100 శాతం గుండెలో బ్లాక్‌లను తీసేయవచ్చన్నారు. గుండె వైద్యంలో ప్రైమరీ యాంజియోప్లాస్టీ అనేది ప్రత్యామ్నా యంగా చెప్పవచ్చు. తమ ఆసుపత్రిలో ప్రైమరీ ఆయంజియోప్లాస్టీ 98 శాతం విజయవంతంగా చేఆవమన్నారు. వెంకటరమణ హార్ట్ ఆసుపత్రిలో ఉన్న నిస్టాత అనుభవం కల్గిన వైద్య బృందంతో రోగుల ప్రాణాలను కాపాడుటలో విజయం సాధిస్తున్నామన్నారు.

### వైద్య శిబిరాలు..

తిరుపతి నగర పరిధితో పాటు పరిసరాల ప్రాంతాల్లో వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మారుతున్న కాలం ప్రకారం రోగాలకు ఆధునూతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఈ నూతనంగా వచ్చిన వైద్య సదుపాయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు ఈ వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు ద్వారా వివరిస్తున్నామన్నారు. తమ ఆసుపత్రిలో గుండెపోటు వచ్చిన వారికి 24 గంటలలోపు ఉచితంగా స్టెంట్ అమర్చే సదు పాయం ఉందన్నారు. బైపాస్ సర్జరీ, గుండె ఆపరే షన్లు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. గుండె జబ్బులతో పాటు స్త్రీలకు సంబంధించిన గర్భశయ వ్యాధులు, ఇతరాత్ర వాటికి ప్రముఖ గైనకాలజీస్టు డాక్టరు ఆర్.నిరుపమ ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్యాన్ని, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్నామన్నారు. ఇది గవర్నమెంట్ అప్రూవుడ్ ఫ్యామిటీ ప్లానింగ్ సెంటర్. ఇక్కడ ఎస్‌పిడిసిఎల్, గరవ్నమెంట్ ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కలదని తెలిపారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వివరా లకు 9490109100, 9492458183 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

### ప్రత్యేకతలు..

- కార్డియాలజి, కార్డియోథొరాసిక్ సర్జరీ.
- గైనికాలజీ అండ్ ఓబిసిటీస్.
- జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్.
- 24 గంటలు ఎమర్జనీ వైద్యం.

# రేవంత్ న్యూరోలో... పక్షవాతం 'కేర్'

## మొదటి మూడు గంటలు అమూల్యం

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

**పక్షవాతం ఒక అత్యవసర స్థితి అని, పక్షవాతం వచ్చిన రోగి మూడు గంటల్లో న్యూరాలజిస్టును సంప్రదిస్తే పక్షవాతాన్ని పూర్తిగా నయం చేసే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ మెదడు, వెన్నుపూస, నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.రేవంత్ రెడ్డి తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీ లోని రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్ నందు డాక్టర్ రేవంత్ రెడ్డిని 'ప్రజాశక్తి' సంప్రదించగా పలు విషయాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే..**

పక్షవాతం మొదటి మూడు గంటల్లో నయం చేయాలంటే అందుకు తగిన లక్షణాలను మొదట్లోనే గుర్తించడం చాలా ముఖ్యం. ఉన్నట్టుండి మాట తడబడినా, మూతి వంకర పోయినా, ఒక వైపు చెయ్యి కాలు రాకుండా తిమ్మిర్లు పట్టినట్లు అనిపించినా, ఉన్నట్టుండి చూపు కనపడకుండా పోయిన, నడవడంలో బ్యాలెన్స్ తప్పిన పక్షవాతం వచ్చిందని గుర్తించాలి. ఈ లక్షణాలు కనిపించిన మొదటి మూడు గంటల్లో న్యూరాలజిస్ట్‌ను సంప్రదిస్తే వెంటనే మెదడును స్కాన్ చేసి రక్తపు గడ్డలు కరిగించే మందు ఇవ్వడం ద్వారా నయం చేయవచ్చు. మెదడులో ఒక భాగానికి ఉన్నట్టుండి రక్తప్రసరణ ఆగిపోతే పక్షవాతం వస్తుంది. సాధారణ ప్రజలతో పోలిస్తే మధుమేహం, రక్తపోటు ఉన్న వారిలో, ఊబకాయం ఉన్నవారిలో పక్షవాతం వచ్చే

అవకాశాలు ఉంటాయి. అలాగే వంశపారపర్యంగా వచ్చే అవకాశం ఉంది. మధుమేహం, రక్తపోటు అదుపులో ఉంచుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, వ్యాయామం, సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా పక్షవాతం రాకుండా చేసే అవకాశం ఉంది. పక్షవాతం వచ్చిన రోగులు చెయ్యి కాలు బాగా రావడానికి ఫిజియోథెరపీ చేసుకోవడం, డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడటం ద్వారా సాధారణ జీవనశైలిని తిరిగి పొందవచ్చు. నాటుమందులు, పసరుమందులుపై ప్రామాణిక పరీక్షలు జరగనందున శాస్త్ర సమ్మతం కాదు.

రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్ లో అత్యాధునిక న్యూరాలజీ సేవలు ఇప్పుడు తిరుపతిలో అందుబాటులో ఉంది. సంప్రదించు నెంబరు 9912806086, 0877 2226086. ప్రత్యేక వైద్య చికిత్సలు: పక్షవాతం , మూర్ఛ వ్యాధి , మైగ్రేన్ తలనొప్పి, టెన్షన్ తలనొప్పి, అన్ని ఇతర రకాల తలనొప్పులు, నరములు, కండరాల బలహీనత, కాళ్ళు చేతులు తిమ్మిర్లు మంటలు, చక్కెర వ్యాధి సంబంధం నరాల జబ్బు, మెడ నడుము నరములు లాగుట, కళ్ళు తిరుగుట స్పృహ కోల్పోవటం, మూతి వంకర పోవుట, మెదడు వెన్నుపూస ఇన్ఫెక్షన్లు, చేతులు కాళ్ల వణుకుట , నిద్ర సమస్యలు,

మయస్తీనియ గ్రేవిస్, మల్టిపుల్ స్కిరోసిస్, మోటార్ న్యూరాన్ వ్యాధి వంటి వాటికి ప్రత్యేకమైన అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

## అత్యాధునిక వైద్యం యష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో లభ్యం



**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** సరికొత్త సాంకేతిక పరికరాలతో, అత్యాధునిక పద్ధతుల్లో అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని 'యష్' మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి అధినేతలు ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టరు రాజ్ యశ్వంత్, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టరు జి.రమ్మ తెలిపారు. స్థానిక శ్రీనివాసం కాంప్లెక్స్ పక్క వీధిలోని డిపిఆర్ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన యష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద డాక్టరు యశ్వంత్ 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తిరుపతి దినదినాభివృద్ధి చెందుతుంది. ఆధ్యాత్మికపరంగానే కాదు, ఇటు విద్యారంగంలోనూ ఎదుగుతూ, హెల్త్ హాబ్‌గా మారుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని తాను పుట్టిపెరిగిన ప్రాంతానికి తమ వంతు సహాయం చేయాలనే ఆలోచనతో అంతర్జాతీయ ప్రమాణాలతో యష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను స్థాపించామన్నారు. వైద్యవృత్తిలో కొనసాగుతున్న తన తండ్రి డాక్టరు వి.కృష్ణమూర్తి ప్రోత్సహంతో వైద్యరంగంలోకి ప్రవేశించానన్నారు. తనతోపాటు కొంత మంది బంధువులు, మిత్రుల సహాయంతో మల్టీ స్పెషాలిటీని ఏర్పాటు చేసి సుమారు 11 వైద్య విభాగాలకు చెందిన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ప్రజామన్నలను పొందుతూ ముందుకెళ్లుతున్నామని వెల్లడించారు. కంటి వైద్య విభాగంలో అనుభవం గడించిన తను తన తండ్రి సహాకారంతో అన్ని రకరాల కంటి సమస్యలకు అత్యాధునిక పద్ధతుల్లో వైద్యం అందిస్తున్నానని తెలిపారు. తనతో పాటు గైనకాలజిస్టు డాక్టరు జి.రమ్మ అద్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు, మహిళలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలకు చికిత్స అందిస్తున్నామని, డాక్టరు వి.నవ్య ఆధ్వర్యంలో సంతానలేమి దంపతులకు అత్యాధుంక వైద్యం అందించేందుకు పెర్టిలిటీ క్లీనిక్‌ను ఏర్పాటు చేశామన్నారు. డాక్టరు మానస ఆధ్వర్యంలో చిన్నపిల్లలు ఆరోగ్య సమస్యలకు, డాక్టరు శోభారాణి ఆధ్వర్యంలో జనరల్ సర్జరీ చికిత్సలు, డాక్టరు సాగర్ ఆధ్వర్యంలో దంత సమస్యలకు చికిత్స, డాక్టరు వాణి ఆధ్వర్యంలో ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్ వంటి వైద్య పరీక్షలను అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అందిస్తున్నామన్నారు. తిరుపతిలో అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను స్థాపించామన్నారు. విశాలమైన హాస్పిటల్ భవనం, సరికొత్త వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బందితో రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అతితక్కువ ఫీజులతో అందిస్తూ, రోగులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వివరాలకు 8714838714, 0877 2238714 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

**ప్రత్యేకతలు..**

- -ఆప్తమాలజి వైద్యసేవలు.
- -గైనకాలజీ, పెర్టిలెటీ క్లీనిక్.
- -లాసిక్, ఫిడియాట్రిక్స్.
- -జనరల్ సర్జరీ, డెంటిస్టు.
- -జనరల్ మెడిసిన్.
- -అత్యాధునిక క్లీనికల్ ల్యాబోరేటరీ.
- -ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్ కేంద్రం.
- -ప్రీమియం ఆప్టికల్ స్టోర్.
- -24 గంటలు అత్యవసర వైద్యసేవలు.
- -అత్యాధునిక వైద్య పరికరాలు.
- -అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్యసిబ్బంది.

## అత్యవసర రోగులకు ఆయనో ఆపద్బాంధవుడు

**తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాత**

**టిటిడి సూపరింటెండెంట్ శివకుమార్**

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** అత్యవసర రోగులకు ఆయన ఆపద్భాంధవుడు. వందలసార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. తనతో పాటు తోటి ఉద్యోగులను కూడ ఉత్సాహపరిచి, వారిని సైతం రక్తదాతలను చేశాడు. టిటిడి సంస్థలో శ్రీవారి సేవలో తరిస్తూనే... మరోపక్క సమాజానికి తన వంతు సేవచేస్తున్న వ్యక్తి బ్లడ్ శివగా పేరుగడించిన టిటిడి వైకుంఠం-1 సూపరింటెండెంట్ చింతల శివకుమార్. సేవత్పర్యంతో కొంత మంది వస్త్రదానం, అన్నదానం, నగదు దానం, ఇతరాత్ర దానాలు చేస్తారు. అందులో శివకుమార్ రక్తదానాన్ని ఎంచుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లో ఎవ్వరికి ఎప్పుడు రక్తం అవసరమైతే అక్కడ బ్లడ్ శివ సమకూర్చే రక్తం ప్రత్యక్షం అవుతుంది. అది మరొకరి ప్రాణాలను కాపాడుతుంది. తాను విద్యార్థి దశలో ఉన్న సమయంలో ఎన్‌సిసి సభ్యుడిగా తొలిసారి రక్తదానం చేశారు. 1993లో మెటర్నరీ హాస్పిటల్‌లో టిటిడి ఉద్యోగిగా ఉంటూ రక్తదానం చేశారు. 2018 ఫిబ్రవరి 26న టిటిడి సెంట్రల్ హాస్పిటల్‌లో 50వ సారి రక్తదానం చేసి సంతృప్తి చెందారు. ఎప్పుడు ఎవ్వరికి రక్తం అవసరమైతే అప్పుడు అక్కడ ఆయన వాలేవారు. తన సేవలను మరింత విస్తృతం చేశారు. తోటి ఉద్యోగులకు రక్తం విలువను తెలియజేసి, రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాల కాపాడొచ్చని తెలిపి, వారినందరిని ఉత్సాహ పరిచి 1999లో టిటిడి సిబ్బందితో కలిసి శ్రీవారి రక్తదాతల సంఘం స్థాపించారు. అప్పటి నుంచి అత్యవసర పరిస్థితులో రక్తదానం చేస్తూ, ఆ సంఘానికి వ్యవస్థాపక కార్యదర్శిగా ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నారు. తోటి ఉద్యోగులతోనే కాదు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉత్సాహవంతుల చేత కూడా రక్తదానం చేయించేవారు. అంతటితో ఆగకుండా పలు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి కళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాండెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి కూడా రక్తదానాన్ని చేయించి టిటిడి బ్లడ్‌బ్యాంకుకు అందించేవారు. 1999లో కలకత్తాలో జరిగిన జాతీయ రక్తదాన సదస్సులో మన రాష్ట్రం నుంచి టిటిడి ఉద్యోగిగా ఎంపికైన ఏకైక వ్యక్తి శివకుమార్. ఇలా అనేక అవార్డులు, రివార్డులు పొందారు. రక్తదాన కార్యక్రమాలతో పాటు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.

## ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం

### డాక్టరు మాధవి



**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** ప్రతి ఒకరు ఆర్యోగంగా ఉండాలంటే తప్పనిసరిగా వ్యాయామం అవసరమని ప్రముఖ ఫిజియోథెరపీ డాక్టరు కె.మాధవి అన్నారు. 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత హైటెక్ యుగంలో వ్యాయామం పట్ల ప్రజలు శ్రద్ధ చూపడం లేదన్నారు. దీని కారణంగా చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు జబ్బుల బారిన పడుతున్నారన్నారు. సకాలంలో వ్యాయం చేయకపోవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల అనేక రోగాలు చుట్టుముడుతున్నాయని తెలిపారు. శరీర కదలికకు తగినట్లు, రోజువారీ చేసే పనుల్లోనే వ్యాయామం చేసేటట్లు చూసుకోవాలన్నారు. తోటపని, ఇంటిపని, దుస్తులు ఉతకడం, చిన్న పిల్లలైతే ఆటలు ఆడడం, వంటివాటిపై ప్రత్యేకించి ప్రణాళిక తయారు చేసుకొని ఆచరించాలన్నారు. వ్యాయామంలో ఏరోబిక్ వ్యాయమాలు, ఫ్లెక్సిబిలిటి, దృడత్వపు వ్యాయామాలు ముఖ్యమైనవన్నారు. ఈ రెండింటోలునూ క్యాలరీలు ఖర్చు అవుతుండడంతో వ్యాయమాలు, పనులు, పిటినెస్‌ను పెంపొందించడంతో పాటు త్వరతగతిన అలిసిపోవడాన్ని నివారిస్తుందని పేర్కొన్నారు. వీటిపై ప్రజలు సమయం కేటాయించకపోవడం, చులకనగా బావించడం, అవగాహన లేకపోవడం వల్ల వ్యాయామాల ప్రాధాన్యత తెలియకపోతుందన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో శారీరకశ్రమకు ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వ్యాయామంతో శారీరక పిట్‌నెస్ సాధించాలని ఆరోగ్యసూత్రాలను తెలిపారు. శారీరక వ్యాయమంపై ఆరోగ్య సమస్యలపై పరిష్కారం కావాలంటే స్విమ్స్ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ విభాగంలో ఓపి తీసుకుని తమను కలుసుకోవచ్చాన్నారు. ఇతర వివారలకు ఫోన్ నెంబరు 0877 2287020 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

**వ్యాయామం ఎందుకంటే..?**

నిత్యజీవితంలో ఎన్నో ఒడిదుడుకులు మద్య మనం జీవిస్తుంటాము. ఎదురైన సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కారం కానివాటిని అలాగే వదిలేస్తుంటాము. అలాగే మన ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటాం. పాతకాలపు మనుషులు (ఆదిమానవులు) కూటి కోసం వేటాడేవారు. అందులో వ్యాయామం దాగి ఉందన్న సత్యం వారికి తెలియకపోయినా అప్పటి పనులు ఆరోగ్యాన్ని కాపాడేవి. అయితే ఇప్పటి పరిస్థితి కదలకుండానే జీవితం పని ముగిసిపోతుంది. దాంతో పాటు మన ఆరోగ్యమూ క్షీణించిపోతోంది. కేవలం వ్యాయామం చేకపోవడం వల్ల 13.5 మిలియన్ల ప్రజలు హృద్రోగులవుతున్నారంటే అతిశయోక్తికాదు. హృదయ రక్త నాళ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. దాదాపు 1.5 మిలియన్ల ప్రజలు గుండెనొప్పితోను, రెండు లక్షల 50వేల మంది తుంటికీలు సంబంధిత వ్యాధులతో చిద్రమైపోతున్నారు. 60 మిలియన్ల ప్రజలు అధిక బరువుతో రక్తపోటుతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇన్ని సమస్యలకు కారణం ఒక వ్యాయామమనే సత్యాన్ని ప్రతి ఒకరూ గుర్తించాలని డాక్టరు మాధవి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ గంటపాటూ వ్యాయామం చేవయాలని సూచించారు.

**మథర్ థెరిసా స్ఫూర్తితో వైద్యసేవ**

నిస్వార్యసేవకు నిదర్శనమైన విశ్వమాత మథర్‌థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని, తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు వైద్యసేవను లక్ష్యంగా చేసుకున్నట్లు స్విమ్స్ ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ ఫెలోషిప్ గ్రహిత, డాక్టరు మాధవి తెలిపారు. రాష్ట్రంలో ఫిజియోథెరపీకి మంచి గుర్తింపు ఉందని, దాన్ని విస్తరింపజేయడంలో తనకు అవకాశం లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఫిజియోథెరపీలో ఫెలోషిప్ అవార్డు తీసుకున్న తొలి మహిళా తానేనని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో ఫిజియోథెరపిలో ఫెలోషిఫ్ అవార్డును తీసుకున్నాని తెలిపారు. తన వైద్య సేవలను గుర్తించిన రాజమండ్రిలో స్వతంత్ర్య వైద్య కళాశాల జిఎస్ఎల్ ట్రస్టు అచీవ్‌మెంట్ అవార్డు అందజేసిందని పేర్కొన్నారు.

**శ్రీకాళహస్తికి తలమానికం 'ఎంజీఎం' ఆస్పత్రి**
**ఒకే చోట అన్ని వ్యాధులకూ చికిత్స**
**మానవత్వానికి ప్రత్యేకంగా సామాజిక సేవలు**

# అపార అనుభవం..అధునాతన వైద్యం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తికి తలమానికంగా నిలుస్తోంది ఎంజీఎం ఆసుపత్రి. ఎనిమిదేళ్ల తన ప్రస్థానంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎందరో అమాయకులకు పునర్జన్మను ఇచ్చింది. హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్, పాయిజన్ కేసులు, రోడ్డు ప్రమాదాల బారిన పడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ వచ్చే ఎంతో మంది అమాయకులకు అత్యవసర వైద్యం అందించి ప్రాణాలను నిలబెట్టారు ఎంజీఎం వైద్యులు. అతి తక్కువ ఫీజులతో సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తోంది. అపార అనుభవం కలిగిన వైద్యులు.. అధునాతన వైద్య సదుపాయాలు ఎంజీఎం ఆసుపత్రిని కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా నిలబెట్టాయి. "మన ఖర్చు ఎక్కువైనా పర్లేదు..వైద్యం తక్కువ కాకుండా మాత్రం చూసుకోవాలంటూ ఎంజీఎం అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు, డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ముందుకు సాగిపోతుండటం గమనార్హం.

**ఎంజీఎం ఘనతలు**

శ్రీకాళహస్తి -చెన్నై ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని విశాలమైన ప్రదేశంలో 2018, అక్టోబర్ 25న ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రిటైర్డ్ సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ ప్రారంభించారు. ఎనిమిది సంవత్సరాల నిర్విరామ వైద్య సేవలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చి నాయుడు కండ్రిగ, కేవీబీపురం, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట మండలాల ప్రజలకు 24 గంటల అత్యవసర వైద్యాన్ని అందిస్తున్నారు. అతి తక్కువ ఫీజులు, అదునాతనమైన పరికరాలు, అపారమైన అనుభవం కలిగిన డాక్టర్లతో ఇప్పటికే ఎన్నో అదునాతన చికిత్సలు, ఆపరేషన్లను విజయవంతం చేశారు. పైన పేర్కొన్న ప్రాంతాల్లో 300 పైచిలుకు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి, గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వాంతన చేకూర్చారు. దాదాపు 500 మంది అమాయకుల ప్రాణాలను హార్ట్ ఎటాక్ ల నుంచి రక్షించారు. 5000 '2డి' ఎకో స్కాన్స్, 500 పాయిజన్, పాము కాటు చికిత్సలు, 1300 ఆర్థో ఆపరేషన్ లు, 400 గైనిక్ ఆపరేషన్ లు, 900 జనరల్ ఆపరేషన్ లు, 30 పుర్రె సంబంధిత కేసులు, 4500 యూరో, ఈఎన్టీ ఆపరేషన్లు చేశారు. వీటిలో 2500 ఆపరేషన్లు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అందించడం గమనార్హం. అత్యవసర వైద్య సేవలకై 4 వెంటిలేటర్ సౌకర్యం కలిగి ఉండడంతోపాటు కరోనా సమయంలో జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఘనతను ఎంజీఎం ఆసుపత్రి సొంతం చేస్తుంది.

**ఎంజీఎం ప్రత్యేకతలు**

కార్డియాలజీ అండ్ డయాబెటాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ మెడిసన్, ఎమర్జెన్సీ మెడిసిన్, క్రిటికల్ కేర్, ప్రసూతి అండ్ గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, ఫిడియాట్రిక్, నెఫ్రాలజీ, అనస్తీయాలజీ, రేడియాలజీ, ఫిజియోథెరపీ, డయాలసిస్, పాలీ ట్రామా కేర్ విభాగాల సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా అధునాతన సిటీ స్కాన్, లాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, అల్ట్రా సౌండ్, 2డీ ఎకో, ట్రెడ్మిల్ టెస్ట్, కలర్ డాప్లర్, నియో నెటల్, డిజిటల్ ఎక్సరే సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. మూడు లామినోర్ ఎయిర్ ఫ్లోర్ ఆపరేషన్ థియేటర్లు ఉండడం ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకత.

**ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యం**
**గుడ్లూరు మయూర్, ఎంజీఎం డైరెక్టర్**

తాము ప్రజా శ్రేయస్సు కోరి ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజలు ఆదరించారు. ఎంజీఎం సంస్థల వ్యాపారాభివద్ధికి దోహదపడ్డ శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించడం కోసం ఆసుపత్రిని స్థాపించాం. ప్రస్తుతం వైద్యం వ్యాపారమైపోయిన తరుణంలో పేదలకు తక్కువ ఖర్చుతోనే మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. పేదలు ఆస్పత్రులకు పోకుండా వ్యాధులను ముందస్తుగానే గ్రహించి వాటిని నయం చేసేందుకు క్షేత్రస్థాయిలో విరివిగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. కార్పొరేట్ కు ధీటుగా ఎంజీఎంలో అధునాతన వైద్యం అందుబాటులో ఉంది. ప్రజలు ఎంజిఎం సేవలు వినియోగించుకోవాలి. వివరాల కోసం 7288877300, 08578-299992 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.